# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499
GST No:-37ACDFM5465G1Z1



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 292 | శనివారం 18-10-2025 | పేజీలు : 12 | వెల-3


# 'గూగుల్'తో టెక్ వసంతం

వైజాగ్‌లో ఏర్పాటు చేస్తే.. సిక్కోలుకు నూతన శక్తి
ఉద్యోగాలు, పరిశోధనలకు కొత్త దారులు
విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు.. ట్రైనింగ్ ప్రోగ్రాంలకు అవకాశం - పరిశ్రమల విస్తరణకు ఊతం



2లో

## ఈ పథకంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి: సీఎం చంద్రబాబు




'పి-4 జీరో పావర్టీ'లో పౌరులంతా భాగస్వాములు కావాలని సీఎం పిలుపు
అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా 'ఎక్స్'లో పోస్ట్
పేదరికం లేని రాష్ట్రమే స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యమన్న చంద్రబాబు
16 నెలల్లో లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమ కార్యక్రమాలు

2లో

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పి-4 జీరో పావర్టీ' (పేదరిక నిర్మూలన) కార్యక్రమంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం 'అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం' సందరరేగా, పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా కృషి

## కొత్త జిల్లాల్లో ఏసీబీ కార్యాలయాలు



ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది
అవినీతిపై 1064 నంబర్‌కు ఫోన్ చేయండి
ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్

2లో



జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవులకు పోటాపోటీ
రెండు సార్లు అధ్యక్ష పదవిలో ఉన్నవారికి నో చాన్స్
ఐదేళ్లు పార్టీ సభ్యత్వం ఉండాలనే నిబంధనతో మరికొందరికి నిరాశ
నాయిని తప్పుకోవడంతో హనుమకొండ అధ్యక్ష పీఠంపై ఉత్కంఠ
ఇనుగాల, మార్క, పింగిళి, దొమ్మాటితో పాటు పలువురి పేర్లు
వరంగల్ జిల్లా అధ్యక్ష పదవిపై పలువురు నేతల కన్ను
ములుగులో తెరపైకి గొల్లపల్లి..
తనకే కావాలంటున్న రాంరెడ్డి
జనగామలో కొమ్మూరికి చాన్స్ లేకుంటే రేసులో ఝాన్సీరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి
భూపాలపల్లి, మహబూబాబాద్‌లోనూ డీసీసీ కుర్చీపై పలువురి నజర్

2లో

కాంగ్రెసలో డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటాపోటీ నెలకొంది. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ పెట్టిన కొత్త నిబంధనలు పాత కాపులకు షాక్ ఇచ్చింది. మళ్లీ పార్టీ పగ్గాలు చేపట్టాలని భావిస్తున్న నేతలకు అధిషా'నం ఝలక్ ఇచ్చింది. ఐదేళ్ల పార్టీ సభ్యత్వం కూడా మరికొందరికి నిరాశ పరిచింది. దీంతో పార్టీలో సీనియర్‌లు, యువ నేతలు డీసీసీ రేసులోకి వస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లో ఏఐసీసీ పరిశీలకుడు డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. అయితే హనుమకొండలో డీసీసీ ప్రెసిడెంట్ పదవికి గట్టి పోటీ ఉండగా, మిగతా జిల్లాల్లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. కులాల సమీకరణలో డీసీసీ పగ్గాలు ఎవరికి దక్కుతాయో అనే ఉత్కంఠ కాంగ్రెస్ శ్రేణుల్లో నెలకొంది.

**పాత వారికి నో చాన్స్** రెండు పర్యాయాలు డీసీసీ అధ్యక్షులుగా పని చేస్తున్నవారు.. మూడోసారి అధ్యక్ష పదవికి అవకాశం లేదని మీనాక్షినటరాజన్ తేల్చి చెప్పడంతో హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా మరోసారి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనసాగుతారనే చర్చకు బ్రేక్ పడింది. హనుమకొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాషరెడ్డి, కేఆర్.నాగరాజు




'గూగుల్'తో ఒప్పందంతో మారిన దృశ్యం
'మళ్లీ జగన్ వస్తే' అన్న ఆందోళనలు పటాపంచలు
పారిశ్రామికవేత్తలు, ప్రజల్లో సందేహాలకు చెక్
ప్రపంచవ్యాప్తంగా మార్మోగిన ఆంధ్రప్రదేశ్ పేరు
విశాఖలో సానుకూలతలపై విస్తృతంగా చర్చ
జాతీయ, అంతర్జాతీయ మీడియాలో కవరేజ్
పరిచయం అక్కర్లేని రాష్ట్రంగా మారిన 'ఏపీ'
'ఎకో సిస్టమ్' ఏర్పడేందుకు ఇదో వేదిక
గూగుల్‌తో అనేక అనుబంధ సంస్థల రాక
ఇదంతా జీర్ణించుకోలేని వైసీపీ మేధావులు
విషం చిమ్మడమే అజెండాగా కుయుక్తులు

2లో

# ఏపీకి మేలి మలుపు

ప్రతి కథకూ ఒక 'టర్నింగ్ పాయింట్' ఉంటుంది! అక్కడే కథ మలుపు తిరుగుతుంది. నవ్యాంధ్ర ప్రస్థానం కూడా ఒక మేలిమలుపు తిరిగింది! వెంటవెంటనే జరిగిన రెండు పరిణామాలతో రాష్ట్ర భవిష్యత్తుపై పారిశ్రామికవేత్తల్లో ఉన్న సందేహాలు పటాపంచలయ్యాయి. ఒకటి... విశాఖలో ఏఐ హబ్ ఏర్పాటుపై గూగుల్‌తో కుదిరిన ఒప్పందం! రెండు... కర్నూలు సభలో గురువారం ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన/శ్రీకారం చుట్టుకున్న ప్రాజెక్టులు, రాష్ట్రానికి స్పష్టమైన భరోసా ఇచ్చిన ఆయన ప్రసంగం! ఐదేళ్ల జగన్ పాలన పారిశ్రామికవేత్తలను, పెట్టుబడిదారులను భయపెట్టేలా సాగింది. జగన్ హయాం ముగిసి... కూటమి ప్రభుత్వం వచ్చినా ఆ భయాందోళనలు వెంటాడుతూనే ఉన్నాయి. 'మళ్లీ జగన్ వస్తే'... అనే సందేహం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చే పరిస్థితి వచ్చింది. దీనిని చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల్లో నెలకొన్న ఆందోళనలు, సందేహాలను తొలగించే ప్రయత్నాలు ఎన్నో చేశారు. ఇప్పుడు... గూగుల్ రాక, కర్నూలు పర్యటనలో ప్రధాని ఇచ్చిన భరోసాతో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించినట్లయింది.

**ప్రపంచానికి తెలిసిన ఏపీ...** పదకొండేళ్ల కిందట రాజధాని లేకుండా ఏర్పడిన రాష్ట్రం నవ్యాంధ్ర! 'ఏపీ' అంటే అదెక్కడ అని ప్రశ్నించే పరిస్థితి! దీనిని మార్చేందుకు తొలి ఐదేళ్లు చంద్రబాబు చేసిన కృషి... ఆ తర్వాత వచ్చిన జగన్ కారణంగా బూడిదలో పోసిన పన్నీరైంది. ఇప్పుడు... 'గూగుల్ ఐఏ హబ్' కారణంగా 'ఆంధ్రప్రదేశ్' పేరు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్మోగుతోంది.

# నియోజకవర్గ అభివృద్ధికి నిధులివ్వండి



సీఎంకు సమస్యలను వివరిస్తున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి
ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందించిన సీఎం

2లో

## దెబ్బతిన్న రోడ్లకే తొలి ప్రాధాన్యం

నిర్మాణాలను వేగంగా పూర్తి చేయండి
బిల్లులు చెల్లిస్తాం..
పనుల్లో వేగం పెంచండి
కాంట్రాక్టర్ల భేటీలో మంత్రి జనార్దన్‌రెడ్డి వెల్లడి



2లో

రాష్ట్రంలో దెబ్బతిన్న రహదారులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆర్అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో ఎన్‌డీబీ (న్యూ డెవల్‌పమెంట్ బ్యాంకు) నిధులతో చేపట్టిన రోడ్డు పనుల పురోగతిపై కాంట్రాక్టర్లతో మంత్రి

# ఏపీకి మేలి మలుపు

దేశంలోని అన్ని ప్రముఖ చానళ్లు దీనిని ప్రముఖంగా ప్రసారం చేశాయి. ఐటీ, ఆర్థిక నిపుణులతో చర్చలు నిర్వహించాయి. రాష్ట్రంలో ఉన్న అవకాశాలు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, విశాఖపట్నానికి ఉన్న సానుకూలతలపై విస్త ృతస్థాయిలో చర్చ జరుగుతోంది. అమరావతి సైతం పెట్టుబడులను ఆకర్షించడంలో దూసుకుపోతుందని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. 'చాలామంది విస్మరిస్తున్న పేరు... అమరావతి. ఈ నగరం ఐటీ, విద్యా రంగంలో వందలకోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తోంది' అని ఒక ఆర్థికవేత్త పేర్కొన్నారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ లాంటి పత్రికలూ గూగుల్‌తో ఒప్పందంపై కథనాలు ప్రచురించాయి. ఇప్పుడు... 'ఆంధ్రప్రదేశ్' పేరు ప్రపంచానికి పరిచయమైంది. దీనంతటికీ కారణం... గూగుల్‌తో ఒప్పందమే!

**విధ్వంసం నుంచి వికాసం దిశగా..** జగన్ ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రం అభివ ృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. వచ్చీ రాగానే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను రద్దు చేసి అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడిదారులను భయపెట్టారు. రివర్స్ ఇంజనీరింగ్‌తో కాంట్రాక్టు సంస్థలను బెదరగొట్టారు. రాజకీయ కక్షతో అమర్‌రాజా వంటి ప్రతిష్ఠాత్మక సంస్థనే బెదరగొట్టారు. దీంతో... ఆంధ్రప్రదేశ్‌పై పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల్లో 'నెగెటివ్ ముద్ర' పడింది. కూటమి సర్కారు ఏర్పడిన తర్వాత అదే కొనసాగింది. తొలి 15 నెలల్లో టీసీఎస్ వంటి టెక్ దిగ్గజాలు, బీపీసీఎల్, ఆర్సెలార్ మిట్టల్ వంటిసంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు సిద్ధమైనా 'మళ్లీ జగన్ వస్తే...' అనే భయం పీడిస్తూనే ఉంది. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూనే... అభివ ృద్ధి, పెట్టుబడులపై ప్రభుత్వం ద ృష్టి సారించింది. ఇప్పుడు 'గూగుల్'తో ఒప్పందంతో ఒక్కసారిగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీకి సానుకూల వాతావరణం ఏర్పడింది. విశాఖలో సుమారు రూ.1.33 లక్షల పెట్టుబడి పెట్టేందుకు ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం.. వాల్‌స్ట్రీట్ జర్నల్ వంటి అంతర్జాతీయ మీడియా సైతం గూగుల్ విశాఖ రాకపై పెద్ద ఎత్తున కథనాలు ఇవ్వడం.. ఆ వెంటనే కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ ఏపీ భవిష్యత్తుకు భరోసా ఇవ్వడంతో రాష్ట్రంలో ఒక్కసారిగా సానుకూల వాతవరణం ఏర్పడింది. కర్నూలులో జరిగిన జీఎస్టీ సభలో గూగుల్ తాలుకా జోష్ ప్రజల్లో కనిపించింది.

**అయినా విషం చిమ్మడమే!** 'గూగుల్ గేమ్ చేంజర్' అని నిపుణులు విస్పష్టంగా చెబుతుండగా... వైసీపీ నేతలు దీనిపైనా విషం చిమ్ము తున్నారు. డేటాసెంటర్ వల్ల అనర్థమే అని వైసీపీ ముసుగులోని పర్యావరణవేత్తలు శోకాలు పెడుతుండ గా.. దానివల్ల ఒరిగేదేమీ ఉండదని, ఉద్యోగాలూ రావని వైసీపీ మేధావులు ప్రచారానికి తెరదీశారు. అయితే.. జగన్ పాలనను, చంద్రబాబు ట్రాక్ రికార్డును పోల్చి చూస్తున్న జనం వైసీపీ దుష్ప్రచారాన్ని నమ్మడంలేదు. గతంలో హైటెక్ సిటీ నిర్మాణ సమయలోనూ కంప్యూటర్లు కూడు పెడతాయా అంటూ విమర్శలు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌లో 6 లక్షలకుపైగా ఐటీ, ఐటీ అనుబంధ రంగాల ఉద్యోగులున్నారు. గూగుల్ విషయంలోనూ అదే జరుగుతుందని విశ్వసిస్తున్నారు.

## 'ఢీ'సీసీ..!

తదితరులు నాయిని మ రోసారి కొనసాగించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చే శారు. సీఎం వరంగల్ పర్యటనలో ఇదే అంశాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించగా, పార్టీ నిబంధనలు మా ర్చటం కుదరదని కుండబద్దలు కొట్టినట్లుగా స మాచారం. అయితే మరోసారి జిల్లా అధ్యక్ష పద వి తనకు ఆసక్తి లేదని నాయిని రాజేందర్‌రెడ్డి అధిష్ఠానానికి లేఖ కూడా రాశారు. అయితే రాజకీయ సమీకరణలో నేపథ్యంలో నాయినినే కొనసాగించాలని ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నాలు ఫ లించే పరిస్థితి కనిపించటం లేదు. అలాగే వరంగల్ డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర?, ములు గు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఐతే ప్రకాషరెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డి తదితరులకు కూడా మరోసారి చాన్స్ దక్కే అవకాశాలు లేకుండాపోయాయి. వీరిలో దాదాపు అందరూ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టినవారే. భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవి కోసం గాజర్ల అశోక్, అప్పం కిషన్‌తో పాటు 36మందికి పైగా పోటీ పడ్డారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 90శాతం మంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో పాటు ఎన్నికల ముందే కాంగ్రెసలో చేరినవారే. దీంతో వీరు పోటీకి అనర్హులు కావటం కాంగ్రెసలో చర్చనీయాంశంగా మారింది.

**హనుమకొండలో ఢీ అంటే ఢీ** ఉమ్మడి వరంగల్‌కు కేంద్రంగా ఉన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటాపోటీ నెలకొంది. డీసీసీ ప్రెసిడెంట్ పదవి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి ఇవ్వకుంటే తనకే ఇవ్వాలని అధిష్ఠానంపై కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఒత్తిడి తెస్తున్నారని తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధిష్ఠానం ఆదేశాలను పోటీ నుంచి తప్పుకున్నానని, 15ఏళ్లకు పైగా స్థానికంగా ఉంటూ పార్టీ శ్రేణులతో కలిసిపోతున్న తనకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని ఇనుగాల తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే దొమ్మాటి సాంబయ్య, జంగా రాఘవరెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, మార్క విజయ్‌కుమార్‌తో పాటు పింగిళి వెంకటరాంనర్సింహరెడ్డి, తోట వెంకన్న, రవీందర్‌యాదవ్, బంక సరళ తదితరుల పేర్లు తెర పైకి వస్తున్నాయి. అయితే హనుమకొండ జిల్లాలో ఎమ్మెల్యేలు ఓసీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఉండటంతో పాటు జడ్పీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వుడు అయింది. అంతేకాకుండా నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత దక్కలేదు. దీంతో డీసీసీ అధ్యక్ష్య పదవైనా బీసీలకు ఇవ్వాలని కాంగ్రెస్ నేత మార్క విజయ్‌కుమార్ అధిష్ఠానాన్ని కోరుతున్నారు. 30ఏళ్లుగా రెడ్డి సామాజికవర్గం చేతిలోనే అధ్యక్ష పదవి ఉందనే వాదనను వినిపిస్తున్నారు. దీంతో సామాజిక సమీకరణలో హనుమకొండ జిల్లా అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందో అనే చర్చ జరుగుతోంది.

**నేతల నజర్** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో జిల్లా అధ్యక్ష పదవికి డిమాండ్ పెరిగింది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లో డీసీసీ అధ్యక్షులు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. దీంతో డీసీసీ పీఠంపై పలువురు కీలక నేతలు కన్నేశారనే చర్చ జరుగుతోంది. ప్రధానంగా వరగంల్ జల్లా అధ్యక్ష పదవి కోసం కీలక నేతలు తమ అనుచరులకు ఇప్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర?కు మరోసారి అవకాశం రాకుంటే ఆమె భర్త వరద రాజేశ్వర్‌రావును పోటీలో దిగుతారనే ప్రచారం ఉంది. మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తన అనుచరులకు డీసీసీ పదవి ఇప్పించుకునే ప్రయత్నంలో ఉన్నారని సమాచారం. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కార్పొరేటర్ పోశాల పద్మ, మీసాల ప్రకాష్, గోపాల నవీన్‌రాజుతో పాటు మరో నలుగురైదుగురు నేతలు బరిలో దిగుతున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాదవరెడ్డి తన అనుచరులతో కూడా దరఖాస్తు చేయించారు. మొత్తంగా వరంగల్ డీసీసీ అధ్యక్ష పదవికి గట్టి పోటీ నెలకొంది. జనగామ జిల్లా అధ్యక్ష పదవిపై టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి నజర్ వేశారు. మొదటి నుంచి జడ్పీ చైర్మన్, లేదంటే డీసీసీ అధ్యక్ష పదవి కావాలనే ఆలోచనతో ఝాన్సీరెడ్డి ఉన్నారు. ఇటీవల టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్‌ను సైతం ఝాన్సీరెడ్డి కలిసినట్లుగా ప్రచారం ఉంది. అయితే ప్రస్తుత అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి మరోసారి అవకాశం రాకుంటే కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి బరిలో నిలిచే అవకాశం ఉందనే ఊహాగానాలు వినబడుతున్నాయి. ఇప్పటికే ప్రశాంత్‌రెడ్డి డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తు చేసుకున్నారు. వీరిద్దరే కాకుండా మరో నలుగురైదుగురు డీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తుండటంతో పాలిటిక్స్ హీటెక్కుతున్నాయి. ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు పైడాకుల అశోక్‌నే మరోసారి కొనసాగించాలని మంత్రి సీతక్క భావించినట్లుగా ప్రచారం జరిగింది. అయితే మూడోసారి నో చాన్స్ అనే నిబంధన తెరపైకి రావటంతో ఎవరికి డీసీసీ పదవి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఆరుగురు డీసీసీ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకోగా, మాజీ మార్కెట్ చైర్మన్ గొల్లపల్లి రాజేందర్ పేరు తెరపైకి వస్తోంది. పార్టీలో సీనియర్ నేత కావటంతో మంత్రి గొల్లపల్లి వైపే మొగ్గ చూపిస్తోందని తెలుస్తోంది. అయితే ఏటూరునాగారం మాజీ సర్పంచ్ వెంకన్న కూడా బరిలో ఉండటంతో పాటు మల్లారెడ్డి కూడా అధ్యక్ష పదవికి దరఖాస్తు చేయటంతో ములుగు డీసీసీ అధ్యక్ష పదవి ఎవరికి దక్కుతుందనే చర్చ పార్టీలో జోరుగా జరుగుతోంది. భూపాలపల్లి జిల్లా అధ్యక్ష పదవికి గాజర్ల అశోక్ పేరు ప్రముఖంగా వినిపించింది. ఏఐసీసీ పరిశీలకుడికి దరఖాస్తు కూడా చేసుకున్నారు. అయితే పార్టీలో ఐదేళ్ల నిబంధన తెరపైకి రావటంతో అశోక్ ఆశలపై నీళ్లు చల్లాయనే చర్చ నెలకొంది. అశోక్‌తో పాటు అప్పం కిషన్ కూడా డీసీసీ ప్రెసిడెంట్ పదవిపై కన్నేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

భూఫాలపల్లి జిల్లా అధ్యక్ష పదవికి భారీగా దరఖాస్తులు రాగా, ఐదేళ్ల పార్టీ సభ్యత్వం నిబంధనతో 90శాతం దరఖాస్తులు కొట్టుడుపోయినట్టేననే చర్చ నెలకొంది. చల్లూరు మధుతో పాటు మరికొంతమంది సీనియర్ నేతలు డీసీసీ ప్రెసిడెంట్ పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష పదవికి కూడా పోటాపోటీ నెలకొంది. అయితే ప్రస్తుత అధ్యక్షుడు భరత్‌చంద్రారెడ్డికి మరోసారి అవకాశం లేకుంటే వెన్నం శ్రీకాంత్‌రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. అలాగే బీసీ నేత అంజయ్యతో పాటు పలువురు సీనియర్ నేతలు డీసీసీ అధ్యక్ష పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

## బీసీ బంద్‌కు బీఆర్ఎస్ మద్దతు

**- బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలంటూ డిమాండ్**

**- బీసీ హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం**


**- శాంతియుతంగా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు**

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి**



**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** బీసీ బంద్‌కు గణపురం మండల బీఆర్ఎస్ పార్టీ పూర్తిమద్దతు ప్రకటించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు, భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ఆదేశాలపై మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి శుక్రవారం బీసీ బంద్‌కు మద్దతు ఇస్తున్నట్టు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు మంజూరు చేయాలనే డిమాండ్‌తో చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ వారి హక్కుల కోసం, అభివ ృద్ధి కోసం కీలక కదలికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యమం ద్వారా బీసీ వర్గాల జీవన స్థాయిని మెరుగుపరచడం, సామాజిక ఆర్థిక భద్రతను కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వడం ప్రజా సంక్షేమం పట్ల పార్టీ బాధ్యతగా భావిస్తోందని ఆయన స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు న్యాయం జరగాలని, బంద్ శాంతియుతంగా, సక్రమంగా సాగాలని రాజకీయ పక్షాలన్నీ ఏకాభిప్రాయంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామివార్లను పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి దర్శించుకున్నారు.



**నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 17,( పల్లెవెలుగు ) :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వాళ్లను పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణస్వామి దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈఓ దీప్తి, ఆలయ అర్చకులు పూర?కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకుని అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన, పూజలు చేశారు. అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం ఇచ్చారు. ఆలయ ఈవో దీప్తి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, గద్వాల నియోజక వర్గ ఇంచార్జి సరిత, ఇస్మాయిల్, నీలి శ్రీనివాసులు, సంధ్య రెడ్డి, ఎమ్మెల్సీ అన్సర్ అలీ ఖాన్, రాము, తిరుమల్, రాజీవ్ రెడ్డి, మద్దిలేటి, దేవాలయ ధర్మకర్త శేఖర్ రెడ్డి, ఈఓ దీప్తి,ఎమ్మార్వో మంజుల, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదు

పౌరులను అక్రమంగా నిర్బంధించి, చితకబాదడం పోలీసులకు అలవాటుగా మారిందని హైకోర్టు వ్యాఖ్యానించింది. వ్యక్తులపై హత్య కేసు నమోదు చేసినా.. దొంగతం కేసు పెట్టినా పోలీసులు చట్టనిబంధనలు అనుసరించాల్సిందేనని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి వీల్లేదని తేల్చిచెప్పింది. ప్రస్తుత కేసులో కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన గొల్ల జయపాల్ యాదవ్‌ను స్టేషన్‌లో నిర్బంధించి కర్నూలు సీసీఎస్ పోలీసులు చితకబాదారని.. 2016లో ఘటన జరిగితే ఇప్పటికీ అతడు నడిచే పరిస్థితుల్లో లేడని తెలిపింది. హైకోర్టులో పనిచేసే డ్రైవర్‌పై మంగళగిరి సీఐ దాడికి పాల్పడితే, తాము జోక్యం చేసుకుంటే తప్ప కేసు నమోదు చేయలేదని.. కేసు నమోదుకు జిల్లా ఎస్పీని పిలిపించి మాట్లాడాల్సి వచ్చిందని పేర్కొంది. ఆ తర్వాత డీజీపీతో స్వయంగా మాట్లాడాక కేసు దర్యాప్తునకు అధికారిని నియమించారని.. ఆ సీఐని వీఆర్‌కు పంపించారని తెలిపింది. రాష్ట్రంలో పోలీసుల పనితీరు ఇలా ఉందని నిర్వేదం వ్యక్తం చేసింది. తనను నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని జయపాల్ యాదవ్ 2016లో ఫిర్యాదు చేశారని, 8ఏళ్లు గడిచినా ఇప్పటివరకు ఫైనల్ రిపోర్ట్ దాఖలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించింది. బాధితుడు పెట్టింది తప్పుడు కేసుగా పేర్కొంటూ.. పోలీసులు కేసును మూసివేస్తే సరిపోదని, సంబంధిత కోర్టులో ఆ మేరకు ఫైనల్ రిపోర్ట్ దాఖలు చేయాలని.. తప్పుడు కేసుగా సంబంధిత కోర్టు నిర్ధారించాల్సి ఉంటుందని గుర్తుచేసింది. జిల్లా ఎస్పీ, సీసీఎస్ సీఐ హాజరుకు ఆదేశించిన తర్వాతే ఈ నెల 14న సంబం?ధిత కోర్టులో పోలీసులు తుది నివేదిక దాఖలు చేశారని, దాని ప్రతిని పిటిషనర్‌కు అందజేయాలని, తదుపరి వాయిదాలో తుది విచారణ జరుపుతామని పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 24కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. కోర్టులో హాజరు నుంచి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు, కర్నూలు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్‌కు మినహాయింపు ఇచ్చారు.




## నియోజకవర్గ అభివ ృద్ధికి నిధులివ్వండి

జిల్లాలోని మారుమూల ప్రాంతమైన గిద్దలూరు నియోజకవర్గానికి మరిన్ని నిధులిచ్చి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో కలిసి నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఆయనకు వివరించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అందుకు సానుకూలంగా స్పందించి గిద్దలూరు అభివ ృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని స్పష్టం చేశారు. ప్రధానంగా గిద్దలూరు పట్టణంలోని రాచర్ల గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి ఆవశ్యకత గురించి ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లారు. నిరంతరం ట్రాఫిక్ సమస్యలతో పట్టణ నడిబొడ్డులో నిరంతరం వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గేటుకు అవతలవైపు రెండు మండలాలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగించాలంటే కష్టసాధ్యంగా మారిందని, ఆ సమయంలో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ముఖ్యమంత్రి ద ృష్టికి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి తీసుకెళ్లారు. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ రైల్వేగేటు సమస్య పరిష్కారానికి చొరవచూపుతానన్నారు. అలాగే నల్లమల అటవీ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతం మీదుగా వెళ్లే సగిలేరు వాగు వలన వరదలు వచ్చే సమయంలో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని, ఇందుకు రిటైనింగ్ వాల్‌తో పాటు పలు చోట్ల చెక్‌డ్యాంలు ఏర్పాటు చేస్తే భూగరజేలాలు పెరుగుతాయని సీఎం ద ృష్టికి తీసుకెళ్ళారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని బేస్తవారపేట నుంచి కోనపల్లె, కొమరోలు నుంచి శింగరపల్లె, ఆకవీడు నుంచి పాపినేనిపల్లి రహదారులను అభివ ృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గానికి ఎక్కువ శాతం సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వీటన్నింటిపై ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ సాధ్యాసాధ్యాలను పరిశీలించి గిద్దలూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేస్తానని తెలిపారు.

## 'గూగుల్'తో టెక్ వసంతం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) రంగంలో కొత్త చరిత్ర స ృష్టించేందుకు గూగుల్ సిద్ధమైంది. రాష్ట్ర టెక్నాలజీ అభివ ృద్ధికి కేంద్ర బిందువుగా నిలిచే ఏఐ హబ్‌ను వైజాగ్‌లో ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టుతో ఉత్తరాంధ్ర యువతకు సాంకేతిక రంగంలో అపార అవకాశాలు లభించనున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గూగుల్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకునే ఈ హబ్‌లో ఏఐ ఆధారిత పరిశోధన, శిక్షణ, ఆవిష్కరణలు, స్టార్టప్ మద్దతు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా వేలాదిమంది టెక్నికల్ విద్యార్థులు, ఇంజనీర్లు, పరిశోధకులు నేరుగా లాభపడతారని నిపుణులు చెబుతున్నారు.

**యువతకు అవకాశాలెన్నో..** రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం అన్ని విధాలా సహకరిస్తోంది. విశాఖలోని ఐటీ హిల్స్ ప్రాంతంలో ఏఐ హబ్ కోసం అవసరమైన భూమి, మౌళిక వసతుల కల్పనకు చర్యలు మొదలయ్యాయి. గూగుల్ ప్రతినిధులు ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో సమావేశమై ప్రాజెక్టు దిశపై చర్చించారు. వైజాగ్‌లో ఏర్పడనున్న ఈ టెక్ హబ్.. పక్కనే ఉన్న శ్రీకాకుళం జిల్లాకు నూతన శక్తి ఇవ్వనుంది. ఇప్పటివరకు ఐటీ ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్లిన ఉత్తరాంధ్ర యువత ఇప్పుడు వైజాగ్‌లోనే టెక్నాలజీ ఆధారిత కెరీర్ సాధించే అవకాశం ఉంది. శ్రీకాకుళం, టెక్కలి, ఎచ్చెర్ల, ఆమదాలవలస ప్రాంతాల్లో ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నికల్ విద్యార్థులు.. ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులు, ట్రైనింగ్ ప్రోగ్రాంలు చేయడానికి నేరుగా అవకాశం ఉంటుంది. అలాగే విశాఖ-శ్రీకాకుళం-విజయనగరం జిల్లాలు టెక్ కారిడార్‌గా మారే అవకాశం ఉంది. కొత్త స్టార్టప్‌లు, డేటా సర్వీసులు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు, చిన్న పరిశ్రమలు ఈ ప్రాంతంలో విస్తరించనున్నాయి. ఇది ఉత్తరాంధ్ర ఆర్థికాభివ ృద్ధికి ప్రధాన బలంగా నిలవనుందని నిపునులు స్పష్టం చేస్తున్నారు.

**ఉత్తరాంధ్రకు గేమ్‌చేంజర్** గూగుల్ ఏఐ హబ్ ఉత్తరాంధ్రకు గేమ్‌చేంజర్ అవుతుంది. ఇది ఉద్యోగ అవకాశాలు మాత్రమే కాదు. పరిశోధన, ఆవిష్కరణలకు కూడా కొత్త దారులు తెరుస్తుంది. ప్రస్తుతం ఏఐ నిపుణుల కొరత ఉంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ గురించి వివరించే నిపుణులు 35 మంది అవసరం కాగా.. ఉత్తరాంధ్రలో ఒకరు మాత్రమే లభ్యమవుతున్నారు. ఏఐ హబ్ వస్తే ప్రత్యక్షంగాను.. పరోక్షంగానూ.. జిల్లా ప్రజలకు, ముఖ్యంగా యువతకు మేలు కలుగుతుంది.

**- డా. బుడుమూరు రాజేష్, జేఎన్టీయూ పాలకమండలి సభ్యుడు**

**అభివ ృద్ధికి ముందంజ** రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లా.. శ్రీకాకుళం. అత్యంత వెనుకబడిన ప్రాంతం పాతపట్నం నియోజకవర్గం. గూగుల్ ఏఐ హబ్ విశాఖలో ఏర్పాటైతే.. అనుబంధంగా శ్రీకాకుళం జిల్లా యువతకు ఎంతో ప్రయోజనం. కొన్ని సంవత్సరాల వ్యవధిలోనే వెనుకబాటు పోయి.. అభివ ృద్ధి పథంలోకి అన్ని ప్రాంతాలు పయనిస్తాయి. పక్కనే ఉద్యోగావకాశాలు.. అనుబంధ పరిశ్రమలు ఏర్పాటవుతాయి. ఇది శుభపరిణామం.

## దెబ్బతిన్న రోడ్లకే తొలి ప్రాధాన్యం

విజయవాడ ఈఎన్‌సీ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష జరిపారు. ప్రభుత్వం బిల్లులు సక్రమంగా చెల్లిస్తే నాణ్యతా ప్రమాణాలతో పనులు నిరీ?త వ్యవధిలోనే పూర్తి చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కాంట్రాక్టర్లు ఈ భేటీలో మంత్రికి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ...గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిన ఎన్‌డీబీ రోడ్ల పనులను కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని తెలిపారు. "రూ.1,680.97 కోట్లతో 682 కిలోమీటర్ల మేర పనులు చేపట్టాలని నిర?యించాం. ఇందులో 546 కిలోమీటర్ల పనులు ప్రారంభించి...ఇప్పటివరకు 236 కిలోమీటర్ల పనులు పూర్తి చేశాం. దీనికిగాను రూ.434 కోట్ల బిల్లులు చెల్లించాం. ఇంకా రూ. 313.98 కోట్లు చెల్లించాలి. వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తాం' అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి ఎం.టి.క ృష?బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పథకంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి: సీఎం చంద్రబాబు

చేద్దామని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. పేదరిక నిర్మూలన అంటే కేవలం పేదలకు ఆర్థిక సాయం అందించడం మాత్రమే కాదని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. వారి ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు, ఎదుగుదలకు సమాన అవకాశాలు కల్పించి, అందరితో సమానంగా ముందుకు సాగేలా చేయడమే అసలైన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 'స్వరా?ంధ్ర విజన్ 2047' ప్రధాన ధ్యేయం కూడా పేదరిక నిర్మూలనేనని, ఆ లక్ష్యాన్ని సాధించేందుకే తమ కూటమి ప్రభుత్వం తొలిరోజు నుంచే పనిచేస్తోందని తెలిపారు. గడిచిన 16 నెలల్లో తమ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలకు పైగా విలువైన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని ముఖ్యమంత్రి వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతినెలా రూ. 2,758 కోట్లతో 'ఎన్టీఆర్ భరోసా పింఛన్లు' అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా 207 'అన్నా క్యాంటీన్లను' పునఃప్రారంభించి, కేవలం రూ. 5కే పేదల ఆకలి తీరుస్తున్నామని పేర్కొన్నారు. 'దీపం 2.0' పథకం ద్వారా పేద మహిళలకు ఏడాదికి 3 వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాల పిల్లలు చదువులో రాణించాలనే ఉద్దేశంతో, ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికీ 'తల్లికి వందనం' కింద ఏటా రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. 'స్త్రీ శక్తి' పథకంతో మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. అదేవిధంగా, 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు తొలి విడతగా రూ. 7,000 జమ చేశామని, మత్స్యకారులకు రూ. 246 కోట్లు, ఆటో డ్రైవర్లకు రూ. 435 కోట్లు అందించామని ఆయన తన పోస్ట్‌లో వివరించారు.

## కొత్త జిల్లాల్లో ఏసీబీ కార్యాలయాలు

ప్రభుత్వ శాఖల్లో అవినీతిని నిరోధించేందుకు వీలుగా కొత్త జిల్లాల్లోనూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కార్యాలయాలు ఏర్పాటు చేసే అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని ఆ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల్‌సింగ్ తెలిపారు. విశాఖ వచ్చిన ఆయన శుక్రవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికనే ఏసీబీ కార్యాలయాలు పనిచేస్తున్నాయన్నారు. దీనివల్ల అవినీతి అధికారులు, లంచం డిమాండ్ చేసే ఉద్యోగులపై ఏసీబీకి ఫిర్యాదు చేయాలంటే సుదూర ప్రాంతాల నుంచి పాత జిల్లా కేంద్రాలకు రావాల్సి వస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కూడా ఏసీబీ కార్యాలయాలు అందుబాటులోకి తెస్తే అవినీతి నిరోధానికి ఉపకరిస్తాయని భావిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ ట్రాప్‌లు, ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల సంఖ్య తగ్గినమాట వాస్తవమేనని అతుల్‌సింగ్ అంగీకరించారు. ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ శ్రీనివాసరావు రూ.25 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడటం, ఆదాయానికి మించిన ఆస్తులు కేసు నమోదు చేయడంతో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, అధికారుల్లో కలవరం మొదలైందన్నారు. అలాంటి వారిపై కేసులు పెట్టగలిగితే ప్రభుత్వ వ్యవస్థల్లో పనిచేసే వారికి అవినీతికి పాల్పడితే జీవితం రోడ్డున పడుతుందనే సందేశం వెళుతుందన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 'కోటి సంతకాల సేకరణ' ఉద్యమం ఉధృతం

## పాణ్యం నియోజకవర్గం, కల్లూరు అర్బన్‌లో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర?యాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం' నంద్యాల జిల్లాలో ఉధ ృతంగా కొనసాగుతోంది. ఈ ఉద్యమంలో భాగంగా వైఎస్ఆర్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గం, కల్లూరు అర్బన్ పరిధిలోని 37వ వార్డులో భారీ కార్యక్రమం జరిగింది.

**ప్రజా సమస్యలపై రచ్చబండ:** ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి 37వ వార్డులో నిర్వహించిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే ఆలోచన పేద, మధ్య తరగతి విద్యార్థులకు, ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, ఈ నిర?యాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల నుంచి పెద్ద ఎత్తున సంతకాలు సేకరించి, ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమే ఈ ఉద్యమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం, మాజీ ఎమ్మెల్యే స్థానికంగా నిర్వహించిన 'రచ్చబండ' కార్యక్రమంలో పాల్గొని, వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివ ృద్ధి, ప్రజల సంక్షేమం కోసం వైఎస్ఆర్సీపీ ఎప్పుడూ ముందుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్పొరేటర్లు, వార్డులోని సభ్యులు, అనుబంధ విభాగాల వివిధ హోదాల్లో ఉన్నవారు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, 'కోటి సంతకాల' ఉద్యమానికి మద్దతు తెలిపారు.

# నమ్రతతో కూడిన మరియు స్ఫూర్తిదాయకమైన ఉపాధ్యాయురాలిని కోల్పోయినందుకు విచారం



## ఎం. విష్ణువందన దేవి ఆకస్మిక మరణం: పాఠశాల సిబ్బంది, విద్యార్థులు దిగ్భ్రాంతి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జోహరాపురం, డా. బి. ఆర్. అంబేద్కర్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ ఉపాధ్యాయురాలు (స్కూల్ అసిస్టెంట్ – ఇంగ్లీష్ టీచర్) శ్రీమతి ఎం. విషు? వందన దేవి (51 సం.లు) అక్టోబర్ 14, 2025 న ఆకస్మికంగా మరణించడం పాఠశాల ఆవరణలో మరియు విద్యావర్గాలలో తీవ్ర విషాదాన్ని నింపింది. జనవరి 29, 1974 న జన్మించిన వందన దేవి తన విధుల్లో అంకితభావం, నిబద్ధత మరియు సమగ్రతకు చిరునామాగా నిలిచారు. ఆమె కేవలం ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు, విద్యార్థులు, సహోద్యోగులకు నిజమైన మార్గదర్శిగా, సూర్తిదాయక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె నిజాయితీ, న్యాయమైన పద్ధతి మరియు వ ృత్తి పట్ల ఆమెకున్న అంకితభావం పాఠశాల యాజమాన్యం మరియు సహోద్యోగుల ప్రశంసలను అందుకుంది. ఆమె సహోద్యోగులు మాట్లాడుతూ, "ఇంత నిజాయితీ, నిష్కపటమైన మరియు న్యాయమైన వ్యక్తి ఇక లేరంటే నమ్మడం కష్టం. వందన ఎల్లప్పుడూ తన విధులకు అత్యంత అంకితభావంతో ఉండేవారు మరియు సమగ్రత, నిబద్ధతకు నిజమైన ఉదాహరణగా నిలిచారు. ఆమె లేని లోటు తీర్చలేనిది" అని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సమర్థవంతమైన ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా, ఆమె తరాల విద్యార్థుల జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపారు. ఆమె విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా, నిజాయితీ, నిబద్ధత వంటి జీవిత విలువలను కూడా నేర్పించారు. ఈ విలువలే వారి ఉన్నతికి సోపానాలుగా నిలిచాయి. ఆమె బోధనా వ ృత్తి పట్ల ఆమెకున్న నిస్వార్థ సేవ మరియు నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. ఈ కష్టకాలంలో, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఆమె పిల్లలకు మరియు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "ఈ క్లిష్ట సమయంలో ఆమె పిల్లలకు దేవుడు బలాన్ని ప్రసాదించుగాక" అని ప్రార్థించారు. మరణించిన దివ్య ఆత్మ శివుని సన్నిధిలో శాంతితో విశ్రాంతి తీసుకోవాలని, సద్గతి ప్రాప్తిరస్తు అని ఆకాంక్షిస్తూ, ఓం శాంతి???? అంటూ ప్రార్థనలు చేశారు. శ్రీమతి ఎం. విషు? వందన దేవి గారి సేవలు మరియు ఆమె సూర్తి డా. బి. ఆర్. అంబేద్కర్ ఉన్నత పాఠశాల చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.



# నంద్యాల మెప్మా పీడీగా 'వెంకట దాస్'.

## పట్టణ పేదరిక నిర్మూలనపై 'ప్రత్యేక దృష్టి'.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల పట్టణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మరియు మహిళా సాధికారత లక్ష్యంగా పనిచేస్తున్న మిషన్ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ పావర్టీ ఇన్ మున్సిపల్ ఏరియాస్ (మెప్మా) ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ)గా వెంకట దాస్ గురువారం నంద్యాల పట్టణంలో బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఆయన లాంఛనంగా బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా నూతన పీడీ వెంకట దాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా పట్టణ ప్రాంత పేదలకు, ముఖ్యంగా స్వయం సహాయక బ ృందాల (ఎస్ హెచ్ జి) మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, లబ్ధి చేకూరే కార్యక్రమాలు సకాలంలో క్షేత్రస్థాయి వరకు అందేలా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. "మెప్మా ద్వారా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలు– స్వయం ఉపాధి, నైపుణ్యాభివ ృద్ధి శిక్షణ, ఆర్థిక తోడ్పాటు (బ్యాంకు లింకేజీ), వీధి వ్యాపారులకు సహాయం వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేయడమే తన ప్రథమ లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. పేదరికం లేని, స్వయం సమ ృద్ధి సాధించిన పట్టణ సమాజాన్ని నిర్మించడంలో నంద్యాల మెప్మా యూనిట్‌ను ఆదర్శంగా నిలపడానికి శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని చెప్పారు. వెంకట దాస్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మెప్మా సిబ్బంది, పలు స్వయం సహాయక సంఘాల సభ్యులు, పట్టణ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెప్మాలో ఆయన అందించిన సేవలను, సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలను పలువురు ప్రశంసించారు. ఆయన సారథ్యంలో నంద్యాల పట్టణంలోని పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆయిల్ ఫామ్ పై అవగాహన సదస్సు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 17 :** నంద్యాల జిల్లా ఉద్యానవన శాఖ మరియు పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగులో ఆయిల్ ఫామ్ స్కీం ద్వారా అందించే సబ్సిడీ ప్రయోజనాలను గురించి అధికారులు వివరించారు. ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకునే రైతులకు ఎకరాకు 57 మొక్కలు చొప్పున సంవత్సరం వయసు గల మొక్కలను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక హెక్టారుకు సంవత్సరానికి ?10,000 500 రూపాయలు చొప్పున ఆయిల్ ఫామ్ పంటకు అయ్యే ఎరువుల ఖర్చును అంతర పంటల సాగు కొరకు ప్రోత్సాహకంగా అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలను సాగు చేసుకుంటే నాలుగవ సంవత్సరం నుండి దిగుబడి నిస్తుందని అన్నారు. అలాగే 25 సంవత్సరాలు పాటు గెలల దిగుబడినిస్తూ సంవత్సరానికి లక్ష నుండి 1,50,000 వరకు ఒక ఎకరానికి ఆదాయం పొందవచ్చునని అన్నారు. ఈ పంటను వేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలని ఆసక్తి గల రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాలలో సంప్రదిస్తే పతంజలి కంపెనీ సిబ్బంది మరియు ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు మొక్కలను పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి హరిప్రసాద్ ఏఈఓ అశోక్ కుమార్ రెడ్డి పతంజలి జిల్లా మేనేజర్ ఎస్ రమణ రెడ్డి, పతంజలి సిబ్బందితోపాటు గ్రామ సర్పంచ్ రైతు సోదరులు పాల్గొన్నారు.




# మోడీ సభ వల్ల ప్రజాధనం దుర్వినియోగం తప్ప రాష్ట్రానికి లాభం ఏమిటి. నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు.




**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీఎస్టీ సంస్కరణ సభ వల్ల ప్రజా దుర్వినియోగం తప్ప రాష్ట్రానికి ప్రయోజనం ఏమిటి అని నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగ నాయుడు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ పార్టీ నాయకులు సిపిఐ మండల కార్యదర్శి శివయ్య ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ 55 లక్షల కోట్ల రూపాయలు జీఎస్టీ పేరుతో ప్రజల నుంచి వసూలు చేసి కేవలం 48,000 కోట్ల రూపాయలు ప్రజలకు ఊరట కల్పించామన్నడం ప్రజలను మోసం చేయడం కాద అని ప్రశ్నించారు. జీఎస్టీ సంస్కరణ సభ వల్ల 10,000 బస్సులు, 8000 పోలీస్ బలగాలు, ప్రభుత్వ అధికారులు ,500 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని విమర్శించారు. విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇస్తానన్న ప్రత్యేక హోదా, బుందేల?ండ్ ప్యాకేజీ, వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమ జిల్లాలకు నిధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా మోసం చేస్తుందన్నారు. వీటిని సాధించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఎందుకు ప్రశ్నించడం లేదని రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడడానికి ఆంధ్రప్రదేశ్ టీడీపీ పార్టీ కారణం కాదా అన్నారు. అలాంటప్పుడు నారా చంద్రబాబు నాయుడు మౌనం వెనుక కారణమేమిటి అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రానికి రావాల్సిన ప్రయోజనాలు కేంద్రం మెడలు వంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాధించాలన్నారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీలు విప్లవం కావడంతో నిరుద్యోగులు నాయకులను ఆశ్రయించి వారి చేతిలో డబ్బులు పెట్టి మోసపోతున్నారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గందొర్నిపాడు లో నిరుద్యోగుల నుంచి ఒక్కొక్కరి వద్ద మూడు లక్షల రూపాయలు మొత్తం 150 కోట్ల రూపాయలు జరిగిన స్కాం లో టిడిపి నాయకులు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయని నిందితులపై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు తిరిగి డబ్బులు ఇప్పించి , కఠినంగా శిక్షించి ఎమ్మెల్యే అఖిలప్రియ చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. సిద్దేశ్వర అలుగు నిర్మించాలని, వేదవతి , గండ్రేవుల ప్రాజెక్టు పూర్తి రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. శ్రీశైలం నుంచి వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతుందన్నారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దద్దనాల చెరువు ఎత్తిపోతలకు 25 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేసినప్పటికీ నీరు నింపడంలో వీఫలంమయ్యారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న ఉల్లి తదితర పంటలకు గిట్టుబాటు కలిపించడంలో పూర్తిగా విఫులమైందన్నారు. జిల్లాలో రెండు పంటలు పండే భూములను రైతుల నుంచి బలవంతంగా లాక్కొని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం వాస్తవం కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సుగాలి ప్రీతి కి న్యాయం చేస్తానని వాగ్దానం చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారం వచ్చిన తర్వాత నేడు మోహం చాటేసారన్నారు . పలుకురు లో జరుగుతున్న మైనింగ్ మాఫియా అడ్డుకోవాలని గ్రామ ప్రజలు జిల్లా కేంద్రం పి జి ఆర్ ఎస్ లో కలెక్టర్ రాజకుమారి కి ఫిర్యాదు చేశారని స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నిలుపుదల చేసి చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, సుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా ఏఐటియుసి ఆర్గనైజేషన్ సెక్రెటరీ శివ బాలక ృష?, ప్యాపిలి సిపిఐ మండల కార్యదర్శి మహేష్, సిపిఐ నాయకులు నాగాంజనేయులు, ఏఐటీయూసీ కుళాయి స్వామి, ఏఐఎస్ఎఫ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాలు మొలకెత్తలే.. అన్నదాతల ఆవేదన.!

## పట్టించుకోని వ్యవసాయ విస్తరణ అధికారులు




**వెల్దండ ప్రతినిధి అక్టోబర్ 17 ,పల్లె వెలుగు దినపత్రిక:** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల రైతులకు ఇటీవల వేరుశనగ విత్తనాలు అందజేయడం జరిగింది. వివరాలలోకి వెళితే.. వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన రైతు చొప్పరి శంకరయ్య 1 ఎకరం 20 గుంటల విస్తీర్ణంలో పల్లి విత్తనాలను నాటాడు. విత్తనాలను నాటి 13 రోజులు గడుస్తున్నా.. నేటికీ మొలకెత్తక పోవడంతో రైతు రోధిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మరో రైతు మండలి ఎల్లయ్య పరిస్థితి కూడా అలాగే వుంది. ఈ నేపథ్యంలో గ్రామంలోని మిగతా రైతులు ప్రభుత్వం అందించిన సబ్సిడీ పల్లి విత్తనాలను వేయడానికి వెనకడుగు వేస్తున్నారు. ఈ విషయంపై వ్యవసాయ విస్తరణ అధికారి శోభారాణిని ఫోన్లో సంప్రదించగా సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి రైతులకు న్యాయం చేస్తామని చెప్పారు.

# నేషనల్ జనరల్ సెక్రెటరీగా మహమ్మద్ సైదులు పాషా



**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి** :నేషనల్ జనరల్ సెక్రెటరీగా గణపురం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సైదులు పాషా ఎన్నికయ్యారు. జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆల్ ఇండియా పసుమాంబ దళిత్ ముస్లిం ఓ బి సి వెలేర్ అసోసియేషన్ నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఫకీర్ జాంగిర్ భాష ఈ ఎన్నికను శుక్రవారం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బిసి రాష్ట్ర నాయకులు చారి ఎమ్మార్పీఎస్ నాయకులు జడ్చర్ల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాజీ యాదయ్య లు పాల్గొన్నారు.

# నూతన ఎంఈఓ ను కలిసిన ట్రస్మ జిల్లా నాయకులు



**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండి అఫ్రోజ్ అహ్మద్ ను శుక్రవారం విద్యా వనరుల కేంద్రంలో జిల్లా ట్రస్మా అధ్యక్షులు ఉడుత సాంబయ్య యాదవ్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి గ్యాం దంగి సతీష్, ఎంజీఎం పాఠశాల చెల్పూర్, ఫ్రాబెల్ పాఠశాల నుండి పబ్బా శంకర్ గౌడ్, నారాయణ స్కూల్ నుండి శశిధర చారి లు పాల్గొన్నారు.

# 69వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ ఖోఖో క్రీడలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు




**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** 69వ ఎస్జీఎఫ్ జిల్లా స్థాయి క్రీడలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ 69 వ ఎ జి ఎఫ్ క్రీడల్లో క్రీడాకారులు తమ తమ జోన్లలో జరిగిన కబడ్డీ, ఖో,ఖో క్రీడల్లో అండర్ 14 అండర్ 17 విభాగాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాస్థాయిలో పాల్గొనడం జరిగింది. ఈ ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి క్రీడలకు ముఖ్యఅతిథిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడలు జిల్లా యువజన క్రీడా అధికారి చిర్ర రఘు పర్యవేక్షణలో 69వ ఎస్ జి ఎఫ్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ క్రీడలు జిల్లా ఎస్. జి .ఎఫ్. సెక్రెటరీ లావుడ్య జైపాల్ ఆధ్వర్యంలో కబడ్డీ,ఖో–ఖో క్రీడలు ఎంతోఉత్సాహంగా నిర్వహించడం జరిగింది. ఈ క్రీడలలో గణపురం మండల జోన్ క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయిలోకబడ్డీఅండర్–14బాలికలమొదటి బహుమతి,కబడ్డీ అండర్– 17బాలురు ద్వితీయ బహుమతి,ఖోఖో అండర్–14 బాలికలు,బాలురు ద్వితీయ బహుమతులు, అండర్–17 బాలురు ద్వితీయ బహుమతి, సాధించడం జరిగింది. ఈ క్రీడల లో మండల కన్వీనర్లు, జోనల్ కన్వీనర్లు పాల్గొన్నారు. క్రీడాకారుల గెలుపుకి క ృషి చేసిన గణపురం మండల జోన్ పిడి, పి ఈ టి లను ఎమ్మెల్యే అభినందించడం జరిగింది. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు భోజన వసతి కల్పించడం జరిగింది.



# పోషమ్మ దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్...

**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** రేగొండ మండలం రంగయ్య పల్లి గ్రామంలో సిజిఎఫ్ నిధుల నుండి పది లక్షల రూపాయల వ్యయముతో పోచమ్మ దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్రం సత్యనారాయణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని అని అన్నారు. రంగయ్యపల్లి గ్రామం అభివ ృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య,భూపాలపల్లి వ్యవసాయ స్టేట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య,పి.ఏ.సి.ఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు,సంపత్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధికారులు పాల్గొన్నారు. అనంతరం బాగిర్తిపేట గ్రామంలో బోయిని రాజుకు చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ అనన్య మెడికల్ షాప్ ను ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ఉపాధి మార్గాలను ఎంచుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నంద్యాల ప్రభుత్వ హాస్పటల్లో క్రిటికల్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా, నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్రిటికల్ కేర్ యూనిట్ కు ఈ రోజు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందరరేగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక వైద్య సౌకర్యాలను జిల్లా కేంద్రమైన నంద్యాలలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. ఈ నూతన క్రిటికల్ కేర్ యూనిట్ అందుబాటులోకి వస్తే, అత్యవసర చికిత్స అవసరమయ్యే రోగులకు మెరుగైన వసతులు, ప్రత్యేక చికిత్సలు ఇక్కడే అందించడానికి అవకాశం ఉంటుందని, తద్వారా స్థానిక ప్రజలు మెరుగైన వైద్య సేవలు కోసం ఇతర నగరాలకు వెళ్లవలసిన అవసరం తప్పుతుందని వివరించారు. ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ సోహెల్, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాబి, ఖండే శ్యామ్ సుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, కామిని మల్లికార్జున, ప్రముఖ పారిశ్రామికవేత్త పబ్బతి వేణు, బ్యాంకు తిమ్మయ్య, జెపి , వేద సాయినాథ్, మున్నా, నాగేశ్వరరావు, విజయ గౌరీ, పద్మ, జోష?, భారతి, నాగరత్నమ్మ , గుద్దేటి వెంకటేశ్వర్లు, సాయిరాం, ఎబినేజర్, కోమలి మధు, శ్రీకాంత్ నాయుడు , జోసెఫ్ , దూదేకుల దస్తగిరి , తోటరామయ్య, కాజా శంకర్ తదితరులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# స్వాగతం, వీడ్కోలు సందర్భంగా శబరి. శబరి అంటూ ప్రత్యేక పలకరింపుతో భారత ప్రధాన మంత్రి.

## శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్న నీకు సంతోషమేనా శబరి - భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ. రాష్ట్రంలో గుడ్ వర్కర్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** కర్నూలులో సూపర్ జీ ఎస్టీ, సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ, శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్ల దర్శనం కోసం గురువారం వచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నంద్యాల జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయంలో ఉదయం స్వాగతం సమయంలో, సాయంత్రం వీడ్కోలు సమయంలో శబరి శబరి అంటూ ప్రత్యేకంగా పలకరింపుతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక ఆకర్షణగా విమానాశ్రయంలో నిలిచారు. కర్నూలు పర్యటనలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ప్రధానమంత్రి కీ స్వాగతం పలికే సమయంలో రాష్ట్ర గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, తదితర రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే లను, ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిచయం చేసే సమయంలో శబరి ఎక్కడ అంటుండగా ప్రధాని అనగానే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మోదీజీ మీరూ ఎలా ఉన్నారు అంటుండగా సీఎం చంద్రబాబు ఆమె మన నంద్యాల ఎంపీ అనగానే ప్రధాని మోడీ వెంటనే స్పందించి అవును నాకు తెలుసు, ఆమె నన్ను పార్లమెంట్ లో పలుమార్లు శ్రీశైలం రమ్మని పిలిచారు. శబరి వల్లే నేను శ్రీశైలం వచ్చాను, శబరి మీకు నా ఆశీస్సులు అని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని దీవించారు.

శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనం, శివాజీ సూర్తి కేంద్రంలో ప్రశాంతంగా ధ్యానం చేసుకొని, కర్నూలు వద్ద సూపర్ జీ ఎస్టీ- సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ విజయవంతం అనంతరం ఢిల్లీకి తిరుగు ప్రయాణంలో ఓర్వకల్లు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి వీడ్కోలు పలికే సమయంలో మళ్ళీ ప్రధాని మోడీ శబరి ఎక్కడ అంటూ మంత్రుల తర్వాత నిలిచిన బైరెడ్డి శబరి వద్దకే చేతులు ఊపుతూ ప్రధాని వెళ్లి శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నా, శివాజీ మహారాజ్ సూర్తి కేంద్రంలో ప్రశాంతంగా ధ్యానం చేసుకున్నా నీకు సంతోషమేనా అంటుండగానే సీఎం చంద్రబాబు రాష్ట్రంలో ఎంపీ బైరెడ్డి శబరి గుడ్ వర్కర్ అనగానే ప్రధానమంత్రి మోడీ నాకు తెలుసు, డైనమిక లీడర్ శబరి అంటూ భారత ప్రధానమంత్రి కితాబ్ ఇచ్చారు.

# రాయలసీమను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

## ప్రచార, ఆర్భాటాలే తప్ప రాయలసీమకు ఒరిగిందేమీ లేదు. బొజ్జా దశరథరామిరెడ్డి.

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** గతంలో దేశంలోని 100 వెనుకబడిన జిల్లాల అభివ ృద్ధికి కార్యక్రమం చేపట్టిన కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం, ఆ కార్యక్రమం అమలు చెయ్యడంలో విఫలమయ్యిందని విమర్శించిన ప్రధానమంత్రి , ఇప్పుడు కర్నూలు సభలో రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న ప్రత్యేక ప్యాకేజీ అమలుపై ఒక్క మాట ప్రస్తావించకపోవడం రాయలసీమ వాసులకు తీవ్ర నిరాశ కలిగించిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దశరథరామిరెడ్డి మాట్లాడుతూఎనిమిదేళ్లుగా ప్రజలపై భారంగా జీఎస్టీ పన్నులు విధించిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా స్వల్ప పన్ను తగ్గింపును "ప్రజలకు లాభం"గా ప్రదర్శిస్తూ "జీఎస్టీ 2 వారోత్సవ ప్రారంభ సభ" ద్వారా ప్రధానమంత్రి ప్రచారం చేయడం ప్రజలను మోసపరిచే ప్రయత్నంగా ప్రజలు భావిస్తున్నారని విమర్శించారు. ఈ ప్రచారం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని వినియోగించుకోవడం, ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మరింత భారంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని ఫలితంగా రాయలసీమ అభివ ృద్ధి కార్యక్రమాలు మరింత ఆలస్యం అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన మూడు ప్రధాన తప్పిదాల వల్లే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. 1. హైదరాబాదు రాజధానిని 10 సంవత్సరాలపాటు కొనసాగించకుండా తొందరపడి అమరావతికి తరలించడం జరిగిందన్నారు. 2. కేంద్రం నిర్మించాల్సిన పోలవరం ప్రాజెక్టును రాష్ట్రం స్వయంగా చేపట్టడం. 3. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి మించి సంక్షేమ పథకాలు చేపట్టడం. ఈ నిర?యాల కారణంగా రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లి అభివ ృద్ధి పనులు నిలిచిపోయాయని ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంక్షోభం కారణంగా చిన్నచిన్న అభివ ృద్ధి కార్యక్రమాలు కూడా కొనసాగించలేని స్థితి ఏర్పడిందని బొజ్జా పేర్కొన్నారు. ఉదాహరణకు ు ఏడు సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న అలగనూరు రిజర్వాయర్ పునరుద్ధరణకు కేవలం 3 కోట్ల రూపాయలు కేటాయించడానికీ ప్రభుత్వానికి చేతగాకపోయిందని, అదే విధంగా, రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులలో రెండు నుండి పది శాతం పనులు పూర్తి చేయడానికి అవసరమైన 1,500 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేయలేకపోయిందనీ ఈ కారణంగా 7 లక్షల ఎకరాల సాగునీటి సదుపాయం అందకుండా రైతులు నష్టపోతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో ప్రధానమంత్రి పర్యటనకు వందలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ కూడా, రాయలసీమ రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న కరువు, నీటి కొరత, వలస సమస్యలను ప్రధానమంత్రి ద ృష్టికి తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. లక్షలాది ప్రజల ఆకాంక్ష అయిన సిద్దేశ్వరం అలుగు నిర్మాణం, జాతీయ స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లను రాయలసీమలో ఏర్పాటుపై ప్రకటన రాకపోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాయలసీమ పట్ల చిత్తశుద్ధి లేదని మరోసారి బహిర్గతం అయిందని బొజ్జా ఘాటుగా విమర్శించారు. రాయలసీమ అభివ ృద్ధి పట్ల ప్రధానమంత్రి గారి నుంచి ఏ విధమైన ప్రకటన రాకపోవడం ప్రజల్లో తీవ్ర నిరాశ కలిగించిందని బొజ్జా దశరథ రామిరెడ్డి తెలిపారు.



# యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని ప్రతిభను చాటాలి.

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** యువజన ఉత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా యువజన సంక్షేమ శాఖ%--%సెట్కూరు ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న నంద్యాల జిల్లా స్థాయి యువజన ఉత్సవాల పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ యువత తమ ప్రతిమను ప్రదర్శించడానికి యువజన ఉత్సవాలు అదుతే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీయువకులు ఉత్సాహంగా పాల్గొని తమ స ృజనాత్మకతను చాటుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖాధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ నెల 29న నంద్యాల శ్రీ రామక ృష? డిగ్రీ కళాశాలలో జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు ఏడు విభాగాల్లో నిర్వహించబడతాయని, వీటిలో 1) జానపద న ృత్యం (గ్రూప్), 2) జానపద గీతం (గ్రూప్), 3) కథా రచన, 4) కవితా రచన, 5) డిక్లేమేషన్ (ప్రసంగ పోటీ), 6) పెయింటింగ్, 7) ఇన్నోవేషన్ %--% సైన్స్ మేళా ఉన్నాయని సెట్కూరు సీఈఓ డా కె. వేణుగోపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విజేతలు రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన వారు జాతీయ స్థాయికి ఎంపికవుతారని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, మరియు పాల్గొన్న కళాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్లు అందజేయబడతాయన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన యువతీ యువకులు తమ పేరు లేదా బ ృందం పేరును వెబ్ లింక్ %ష్ట్రజూం://ఎఱ.శ్రీఎ/అఎశ్రీసఎట%25 ద్వారా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, ఆన్లైన్లో నమోదు చేసుకోలేని వారు అక్టోబర్ 29న ఉదయం 9.00 గంటలలోపు నేరుగా కళాశాలలో వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు మొబైల్ నంబర్లు 92922 07601, 83281 81581లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి శ్రీకాంత్ రెడ్డి, రామక ృష? డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, సెట్కూరు పర్యవేక్షణ అధికారి శ్యామ్ బాబు పాల్గొన్నారు.



# ఆడపిల్లల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మెడిరియన్ పీహెచ్సీలో కార్యక్రమం మెడిరియన్




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని, శుక్రవారం (17-10-2025) మెడిరియన్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆడపిల్లల ప్రాముఖ్యతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పిసిపిఎన్డిటి నోడల్ అధికారి డాక్టర్.ఉమా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆమె మాట్లాడుతూ, ఆడపిల్లల శాతం తగ్గిపోవడం ఆందోళనకరమని, ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి ఆణిముత్యమని వారిని కాపాడి ప్రోత్సహించాలని కోరారు. గరరేలో శిశువు లింగ నిర్ధారణకు తండ్రే కారణమని ఆమె స్పష్టం చేశారు.మాస్ మీడియా అధికారి ప్రకాష్ రాజు మాట్లాడుతూ, గరస్థే పూర్వ మరియు గరస్థే పిండ ప్రక్రియ నిషేధ (%ూజూచీఱ%) చట్టం నిబంధనలను వివరించారు. సమాజంలో స్త్రీ పురుషులు సమానమేనని, వివక్ష చూపరాదని తెలిపారు.ఆరోగ్య విస్తరణ మరియు విద్యాధికారి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, ఆడపిల్లలపై వివక్ష కొనసాగితే వారి నిష్పత్తి తగ్గిపోయి సమాజంలో అసమతుల్యత ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.మాధవి, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి, పిసిపిఎన్డిటి కన్సల్టెంట్ సుమలత, ఆరోగ్య కార్యకర్త మరియమ్మ, ఆషా కార్యకర్త నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీఎంలో జాతీయ సాంకేతిక సదస్సు



**పాణ్యం, అక్టోబరు,17, పల్లె వెలుగు :** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సాంకేతిక సదస్సు అద్వితీయ 2కె 25 ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ డాక్టర్ టీ. జయచంద్ర ప్రసాద్, డీన్ డాక్టర్ డి. వి. ఆశోక్ కుమార్, హెచ్ ఓ డి డాక్టర్ బి. భాస్కరరావు,కన్వీనర్ డాక్టర్ కె. రంగస్వామి, కోఆర్డినేటర్ కె.రతి, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందరరేగా వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సాంకేతిక ప్రతిభను వివిధ పోటీల ద్వారా ప్రదర్శించారు. ఈ సదస్సు విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, స ృజనాత్మకత, పోటీ సూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందనీ వక్తలు పేర్కొన్నారు.

# విద్యుత్ సంస్థలను నష్టాలపాలు చేసే ప్రైవేటీకరణ విధానాలను ఉపసంహరించుకోవాలి. సిఐటియు.




**పల్లె వెలుగు నంద్యాల రూరల్.** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థలను ప్రభుత్వమే నడపాలని ప్రవేటికరణ చేయరాదని, 1-2- 1999 వ సంవత్సరంలో చేరిన విద్యుత్ ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ టు జిపిఎఫ్ పాత పెన్షన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను ఇవ్వాలని, పి సి రేట్ వర్కర్లందరికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు అమలు చేయాలని, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరిని సంస్థలో విలీనం చేయాలని కోరారు . సంస్థ ద్వారానే నేరుగా వేతనాలు చెల్లించాలని కోరుతూ విద్యుత్ కార్యాలయం ఎదుట కార్మికులు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్,ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం వర్కర్స్ మౌలాలి, నరసింహ, సబ్ స్టేషన్ భాష, ఆపరేటర్స్ వెంకటాద్రి, కుమారస్వామి, అల్తాఫ్, శ్రీనివాసులు, కార్మికులు కేశాల్,వెంకటేష్ లు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తాళ్ల శ్రీనివాసులు లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి రాష్ట్రంలోని టిడిపి ప్రభుత్వం అన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్నాయని పెట్టుబడుదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు . ప్రతి ఇంటిలో నిత్యవసర సరుకుగా మారిన విద్యుత్ ని, కార్మికులంతా రాత్రనకా పగలనకా కష్టపడి లాభాల బాటలో ఉంటే అటువంటి సంస్థను ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమని ప్రైవేట్ వ్యక్తులు లాభాల బాటలో ఉండాలనే ప్రభుత్వ నిర?యం సరైంది కాదని అన్నారు . ప్రభుత్వమే విద్యుత్ రంగా సంస్థలను నడపాలని, ఇప్పటికే పనిచేస్తున్న కార్మికులందరినీ విద్యుత్ సంస్థలో విలీనం చేసి సంస్థ ద్వారా నేరుగా కార్మికుల కు వేతనాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలను ఇవ్వాలని నేడు మూడు గంటలకు ప్రభుత్వం యాజమాన్యంతో కార్మికుల చర్చలను సఫలం చేసేలా క ృషి చేయాలని,అలా కాకుండా విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల జీవితాలతో ప్రభుత్వం ఆటలాడాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు . కార్మికులంతా సమ్మె బాట చేపెడితే ప్రభుత్వానికి ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని ప్రభుత్వాలే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఆర్జీఎం ఎఫ్ఎల్ఎం సంస్థ మధ్య అవగాహన ఒప్పందం




**పాణ్యం, అక్టోబర్,17 పల్లె వెలుగు, :** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విభాగం ఎఫ్ ఎల్ ఎం సంస్థ మధ్య అవగాహన ఒప్పందం కుదిరినట్లు ప్రిన్సిపాల్ జయచంద్ర ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ అనుభవం ప్రాజెక్టు వర్క్, ఇంటర్న్షిప్ తదితర అవకాశాలు ఈ ఒప్పందం కల్పిస్తుందన్నారు. పరిశ్రమ నిపుణుల ద్వారా గెస్ట్ లెక్చర్స్, వర్క్ షాప్ లు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలు పెంచి వారి భవిష్యత్తుకు పునాదులు వేయడానికి ఈ ఒప్పందం వేదికగా నిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అశోక్ కుమార్, ఎంబీఏ హెచ్ ఓ డి సౌజన్య పాల్గొన్నారు

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేస్తే చంద్రబాబు చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

## వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి తీవ్ర హెచ్చరిక

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని కూటమి ప్రభుత్వం యోచిస్తే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చరిత్రహీనుడిగా మిగిలిపోతారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను కాపాడుకునే అంశంపై శుక్రవారం కర్నూలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది.

**కోటి సంతకాల సేకరణకు పిలుపు:** ఈ సందరరేగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత విధానాలపై ప్రజలను చైతన్యం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటు పరం కాకుండా అడ్డుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**నారా లోకేష్‌పై విమర్శలు:** తెలుగు దేశం పార్టీ నేతలు, ముఖ్యంగా మంత్రి నారా లోకేష్, పీపీపీ (%ుూూ%) విధానం పేరుతో సుమారు ?10 వేల కోట్ల విలువైన 12 ప్రభుత్వ వైద్య కళాశాలలను బినామీలను పెట్టి దోచుకోవాలని చూస్తున్నారని ఎస్వీ మోహన్ రెడ్డి విమర్శించారు.గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఈ 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని చేపట్టామని, త్వరలోనే వీటిని రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకెళ్లి, ప్రైవేటు వ్యక్తులకు అప్పగించకుండా అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ విజయ మనోహరి, నగర అధ్యక్షుడు అహ్మద్ అలీ ఖాన్ తో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# జి.ఎస్.టి తగ్గింపుతో క్రీడా పరికరాల రేటు తగ్గించడం జరిగింది.

## జిఎస్టి తగ్గింపు ధరలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.

## సెట్కూర్ సిఈఓ డాక్టర్ వేణు గోపాల్.



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** జి.ఎస్.టి తగ్గింపుతో క్రీడా పరికరాల రేటు 12 నుంచి 5,శాతం వరకు తగ్గించడం జరిగిందని సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు మరియు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ ' పై అవగాహన కొరకు టాయ్స్ మరియు స్పోర్ట్స్ దుకాణాల్లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సెట్కూర్ సి ఈ ఓ డాక్టర్. వేణు గోపాల్ మాట్లాడుతూ... నూతన జి యస్ టి స్లాబు ల సవరణ వల్ల క్రీడా పరికరాలపై జి.ఎస్.టి 12% నుండి 5% తగ్గినదని, క్రీడాకారులకు క్రీడా వస్తువులు ఇప్పుడు 5% రేటు కిందకు వస్తాయని, తగ్గిన పన్ను భారం వల్ల డబ్బు ఆదా అవుతుందని, ఇది క్రీడాకారులకు ప్రోత్సాహకరమని తెలిపారు. క్రీడలు యువతలో శారీరక ద ృడత్వాన్ని మరియు మానసిక వికాసాన్ని పెంపొదిస్తాయనిస్తాయని పేర్కొన్నారు.నంద్యాల మండల అభివ ృద్ధి అధికారి సుగుణ శ్రీ మాట్లాడుతూ స్థానిక బొమ్మల సమూహాలు మరియు క్రీడా వస్తువుల పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం "మేక్ ఇన్ ఇండియా" చొరవను బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. తగ్గిన %+ూ% రేట్ల వలన దేశీయ డిమాండ్‌ను పునరుద్ధరించాయి మరియు ఎగుమతి పోటీతత్వాన్ని పెంచాయి, బొమ్మలు మరియు క్రీడా వస్తువులకు ప్రపంచ కేంద్రంగా మారాలనేదే భారతదేశ లక్ష్యం అని తెలిపారు. జీఎస్టీ తగ్గింపు ధరలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాలలో సెట్కూరు సూపరిటెండెంట్ శ్యామ్ బాబు, క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు సుదర్శన్, కిశోర్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన.. గ్రామ స్వరాజ్యం..!

**పంచాయతీలలో సుపరిపాలనకు చెల్లుచీటి**
**గ్రామ పంచాయతీ అధిపతి చేతివాటం**
**అధికారం దుర్వినియోగం**
**వ్యవహారాల నిర్వహణ బాధ్యుల తప్పిదం**
**పక్కదారి పడుతున్న ప్రజాధనం**
**చెక్ పవర్ రద్దుతో సరిపెట్టడమా..!**
**బాధ్యులైన వారిపై చర్యలేవి..?**

**ఒంటిమిట్ట అక్టోబర్ 17 పల్లెవెలుగు ప్రతినిధి:** గ్రామ పంచాయతీ అధిపతి అధికారం దుర్వినియోగపరచి చేతివాటం కనబరచడం.. గ్రామ సచివాలయం కన్వీనరుగా గ్రామ పంచాయతీలో కార్యనిర్వాహక హోదాలో విధులు, బాధ్యతలు, అధికారాలు నిర్వహిస్తూ వ్యవస్థలను ఏకీక ృతం విధానంలో సమన్వయపరచు బాధ్యుల తప్పిదం.. గ్రామాభివ ృద్ధికి వినియోగించవలసిన ప్రజాధనం పక్కదారి పట్టడం.. నిజనిర్ధారణలో చెక్ పవర్ రద్దుతో అధికారులు సరిపెట్టడం.. అసలుసిసలైన పంచాయితీ వ్యవహారాల నిర్వహణ బాధ్యుల తప్పిదాన్ని అధికారులు కప్పిపుచ్చి సరైన చర్యలు తీసుకోకపోవడంతో గ్రామపంచాయతీలలో సుపరిపాలన కరువైంది. గ్రామ స్వరాజ్యం పడకేసింది. అసలు గ్రామపంచాయతీలలో ఏమి జరుగుతోంది..? అధికారులు ఎటువైపు పయనిస్తున్నారు..? అధికారం దుర్వినియోగం జరిగిందని తేల్చి కేవలం సర్పంచ్ చెక్ పవర్ రద్దుతో అధికారులు సరిపెట్టడం ఏంటి..? సర్పంచులు కోర్టుకెళ్లి తిరిగి చెక్ పవర్ తెచ్చుకోవడం ఏంటి.. అసలు గ్రామపంచాయతీలో ఏమి జరుగుతోంది.. అందులోనూ గ్రామపంచాయతీలో విశేష అధికారాలు కలిగిన బాధ్యులపైన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారని మేధావులు ప్రశ్నిస్తున్నారు. అసలు పంచాయతీ కార్యదర్శుల విధివిధానాలు, వారి విశేష అధికారాలు ఏపాటివో ఒకసారి పరిశీలిస్తే.. ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శులపై ఉదార స్వభావం చూపించడం సరైన నిర?యం కాదని మేధావులు ఆరోపిస్తున్నారు.

**పంచాయతీ కార్యదర్శుల విధులు - బాధ్యతలు..** ప్రధానంగా గ్రామపంచాయతీ కార్యకలాపాలను పర్యవేక్షించి గ్రామస్థాయిలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం చేయడం. పంచాయతీ సమావేశాలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం. గ్రామపంచాయతీ నిర?యాలు అమలు పరచడం. సర్పంచులు ఇతర అధికారులతో కలిసి గ్రామాభివ ృద్ధికి క ృషి చేయడం. ప్రభుత్వ నిధులు, రికార్డుల నిర్వహణ బాధ్యత వహించడం. ప్రజా విరాళాలు ప్రభుత్వ నిధుల నిర్వహణకు సంబంధించిన పనులు చేయడం. గ్రామ సచివాలయానికి కన్వీనర్ గా వ్యవహరించడం. అవసరమైన సమాచారాన్ని సేకరించి జిల్లా అధికారులకు నివేదికలు సమర్పించడం. నిబంధనల ప్రకారం పంచాయతీలో తప్పనిసరిగా ఉండడం. ప్రజల ఇంటి ముంగిటకు ప్రభుత్వ సేవలను సమర్థవంతంగా అందజేయు యంత్రాంగముగా, పారదర్శకత జవాబుదారీతనాన్ని సంతరించుకున్న వ్యవస్థగా, గ్రామస్థాయిలో వివిధ శాఖల సేవలను ప్రజలకు అందించే ఏకీక ృత వేదికగా గ్రామ సచివాలయం పనిచేయుటకు గ్రామ సచివాలయ కన్వీనర్ గా నిర్వహణ బాధ్యత వహించడం. పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి పనిచేయడం. జిపి రిజిస్టర్లు చెక్కుబుక్కులు బాధ్యత వహించడం. ఇతర సచివాలయ సిబ్బందితో సమన్వయం పనితీరు పర్యవేక్షణ క్రమశిక్షణ చర్యలు ప్రతిపాదించు అధికారం కలిగి ఉండడం. పన్నులు పన్నేతరాలు వసూలు, జమ చేయడం. గ్రామపంచాయతీ ఆస్తులు పరిరక్షించడం. విపత్తుల నిర్వహణ. ప్రజా అవసరాలు సమస్యలు గ్రామసభ ముందు ఉంచడం. టాం టాం ఇతర పబ్లిసిటీ పద్ధతులు అమలు పరచడం లాంటి విశేష అధికారాలు కలిగిన పంచాయతీ కార్యదర్శులను అధికారులు వెనుకేసుకు రావడం సరైన పద్ధతి కాదని మేధావులు విమర్శిస్తున్నారు. అధికారం దుర్వినియోగం ప్రజాధనం స్వాహా చేశాడన్న నెపంతో కేవలం ఒక సర్పంచులను మాత్రమే బాధ్యులను చేస్తూ చెక్ పవర్ రద్దుచేసి అధికారుల చేతులు దులుపుకోవడం సరైన పద్ధతి కాదని, గ్రామపంచాయతీలో సర్వ అధికారాలు కలిగిన పంచాయతీ కార్యదర్శికి తెలియకుండా ప్రజాధనం దుర్వినియోగం కాదన్న విషయం అధికారులకు తెలియంది కాదు. సాంవత్సరిక లెక్కలు, బడ్జెట్, డీసీబీ తయారీ, ఆడిట్, ఆర్థిక సంబంధిత రిజిస్టర్ల అప్డేషన్, డిజిటల్ ట్రాన్సాక్షన్స్, సచివాలయంలోని వివిధ శాఖల లెక్కల తనిఖీ, జిపిడిపి మేరకు వివిధ శాఖల పథక ప్రణాళిక నిధుల వినియోగం యూసీలను పంపడం వంటి ఆర్థిక సంబంధమైన విధులు కలిగిన పంచాయతీ కార్యదర్శులకు నిధుల దుర్వినియోగం జరిగిందన్న విషయం తెలియకుండా ఉండదు. ఇన్ని బాధ్యతలు కలిగిన పంచాయతీ కార్యదర్శుల పాత్ర లేకుండా ప్రజాధనం పక్కదారి పట్టదని బాధ్యులైన పంచాయతీ కార్యదర్శులపై ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకొని గ్రామ స్వరాజ్యంలో అక్రమాలకు తావు లేకుండా సుపరిపాలన సజావుగా సాగేలా చూడాలని మేధావులు కోరుతున్నారు.



# గడువు ముగిసేలోగా అనధికార లేఅవుట్లను క్రమబద్ధీకరించండి

## ప్లానింగ్ కార్యదర్శులకు కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** నగరంలో అనధికారిక లేఅవుట్లను ఈ నెల 23 లోపు క్రమబద్ధీకరించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ప్రజలను కోరారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందరరేగా కమిషనర్ తెలిపారు: అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకానికి విశేష స్పందన లభించిందని, రెండు విడతల్లో 1,180 దరఖాస్తులు అందుకున్నట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే, దరఖాస్తులు వేగంగా ఇవ్వాలని ప్రజలకు కోరారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష్, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోదీ పర్యటన విజయవంతంపై టీడీపీ కృతజ్ఞతలు

## కర్నూలు టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మీడియా సమావేశం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందరరేగా జరిగిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం (17-10-2025) కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కూటమి ప్రభుత్వ పాలనకు ప్రజల ఆమోదాన్ని తెలుపుతోందని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షుడు ప్యాలకుర్తి తిక్కారెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షుడు చింతా సురేష్ బాబు, కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పలు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గార్మీ వేడుకలు

## జెండాల ఊరేగింపులో సందడి



**దొర్నిపాడు అక్టోబర్ 17 పల్లె వెలుగు న్యూస్** దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల గ్రామంలో దస్తగిరి స్వామి(మహబూబ్ సుభాని) గ్యార్మీ వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందరరేగా జెండాల ఊరేంపులో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ కార్యాక్రమాలతో స్థానికులు సందడి చేశారు. ఊరంతా గాజులు, బొమ్మల అంగళ్లతో తిరుణాలవాతావరణం నెలకొంది.

# బిఎస్ఎన్ఎల్ దీపావళి బంపర్ ఆఫర్లు: ?1 రీఛార్జ్‌తో 30 రోజులు 2జీబీ డేటా, ఉచిత కాల్స్

## కర్నూలు బిజినెస్ జనరల్ పీజీఎం జి.రమేష్ ప్రకటన




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** దీపావళి పండుగ సందరరేగా బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు బంపర్ ఆఫర్లను ప్రకటించింది. కొత్త కస్టమర్లు మరియు పోర్ట్-ఇన్ అయ్యేవారికి ఉచితంగా 4జీ సిమ్ ఇవ్వడంతో పాటు, కేవలం ?1 రీఛార్జ్‌తో 30 రోజుల పాటు ప్రతిరోజు 2జీబీ హై-స్పీడ్ డేటా, ఉచిత కాల్స్, 100 ఎస్ఎంఎస్‌లను అందిస్తున్నట్లు బిఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ (పీజీఎం) జి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఆఫర్ అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 వరకు అందుబాటులో ఉంటుంది. ఆత్మనిరరే భారత్ ద్వారా స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 4జీ సేవలను వినియోగదారులు దగ్గర్లోని సేవా కేంద్రాలు లేదా రిటైలర్ల వద్ద పొందవచ్చని ఆయన తెలిపారు. ఇతర వివరాల కోసం 1800 4444 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయవచ్చు.

**ఎఫ్‌టీటీహెచ్, సిల్వర్ జూబ్లీ ప్లాన్లలో ఆఫర్లు:** బిఎస్ఎన్ఎల్ భారత్ ఫైబర్ (ఎఫ్‌టీటీహెచ్) సర్వీసుల్లో కూడా డిస్కౌంట్లను ప్రకటించింది. ఫైబర్ బేసిక్ నియో ?449, ఫైబర్ బేసిక్ ?499 ప్లాన్లకు మొదటి నెల ఉచిత సర్వీసు తర్వాత మూడు నెలల పాటు డిస్కౌంట్లు పొందవచ్చని రమేష్ పేర్కొన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా ?625లకే 75 ఎంబీపీఎస్ స్పీడ్‌తో పాటు 475 టీవీ ఛానెళ్లు, ఓటీటీ ప్యాకేజీలతో కూడిన కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు.

# అధైర్యం పడవద్దుబాధితులకు న్యాయం చేస్తాం డి.ఎస్.పి ప్రమోద్


## బాధితులతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రమోద్

దొర్నిపాడు వెల్త్ అండ్ హెల్త్ ఫైనాన్షియల్ సోలుష్యన్స్ బాధితులు అధైర్యం పడవద్దు మీకు న్యాయం చేస్తానంటూ ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ బాధితులకు భరోసా ఇచ్చారు,నిరసన విధానాలకు రెండు వారాల్లో బాధ్యులపై చర్యలు తీసుకోని మీకు న్యాయం చేస్తామని డీఎస్పీ ప్రమోద్ అన్నారు, శుక్రవారం దొర్నిపాడులో గత నాలుగు రోజులుగా చేస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొన్న డి.ఎస్.పి బాధితులతో మాట్లాడారు. దీంతో బాధితులు నిరసన కొనసాగించాలా?, లేక విడాలా? అనే సందిగ్ధంలో పడ్డారు. ఈసందరరేగా బంగారు నగలు, ఇల్లు తాకట్టు పెట్టి ఉద్యోగాల కోసం ఒక్కొక్కరూ రూ.3.50 లక్షలు చెల్లించినట్లు బాధితులు డీఎస్పీకి తెలిపారు. ఇప్పటికే కేసు నమోదు చేశామని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని బాదితులంతరికీ డబ్బులు వచ్చేలా చేస్తామన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా పోలీస్ శాఖకు సహకరిస్తే మీకు న్యాయం జరుగుతుందన్నారు, ఇక నుంచి ఇలాంటి ఉద్యోగాలతో మోసపోవద్దన్నారు 8008855308



# 'లీగల్ ఎయిడ్ కౌన్సిల్' విధులపై సమీక్ష

## కేసుల పరిష్కారానికి సెక్రటరీ శేషాద్రి దిశానిర్దేశం




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం (17-10-2025) కర్నూలు కోర్టు కాంపౌండ్‌లోని న్యాయ సేవా సదన్ నందు 'లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు'పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా సెక్రటరీ శేషాద్రి మాట్లాడుతూ, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ విధులు, చట్టపరమైన సలహాలు, జైలు విజిట్‌లు, కేసుల వివరాలు, పరిష్కార అంశాలను వివరించారు.బెయిల్స్ మంజూరైన కేసుల సంఖ్యను, వాటి స్థితిగతులను తెలుసుకున్నారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు అనుసరించాల్సిన విధానాలపై డిఫెన్స్ కౌన్సిల్‌కు సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ. సులోచన పాల్గొన్నారు.

# బొలెరో వాహనాన్ని ఢీకొన్న ఆటో.. తప్పిన ప్రమాదం..

**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం బుక్కాపురం గ్రామ సమీపంలో శుక్రవారం ఆటో-బొలెరో వాహనం ఢీకొన్నాయి. నంద్యాల నుంచి మహానందికి వస్తున్న బొలెరో వాహనాన్ని ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తా పడిందని, ప్రయాణికులకు స్వల్ప గాయాలైనట్టు అక్కడ స్థానికులు తెలిపారు.



# ప్రధానమంత్రి శ్రీశైల పర్యటన విజయవంతం.

## జిల్లా కలెక్టర్ రాజకుమారిని అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** భారత గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీశైలం పుణ్యక్షేత్ర పర్యటన విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి నంద్యాల, కర్నూలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రధానమంత్రి పర్యటనకు సంబంధిత అధికారులతో జూమ్ కానరేన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ కానరేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను ఎస్ఓపీ మార్గదర్శకాలకు అనుగుణంగా సాఫల్యవంతంగా నిర్వహించామని తెలిపారు. సున్నిపెంట హెలిప్యాడ్ నుండి భ్రమరాంబ గెస్ట్ హౌస్ వరకు 10.2 కిలోమీటర్ల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ మరియు వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. హెలిప్యాడ్ నుంచి భ్రమరాంబ గెస్ట్ హౌస్ వరకు ఉన్న 8 స్పీడ్ బ్రేకర్లను తొలగించి వాహనాలు సాఫీగా ప్రయాణించేలా చర్యలు చేపట్టామని వివరించారు. అలాగే హెలిప్యాడ్ పరిసరాలు, శివాజీ స్ఫూర్తి కేంద్రం, నందిగుడి సర్కిల్ ప్రాంతాల్లో అటవీ శాఖ రెస్క్యూ బృందాలు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. పర్యటన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించామని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా క్రమబద్ధంగా నియంత్రణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన సమయానికి ముందు మరియు అనంతరం కూడా భక్తులను క్యూలైన్లలో సక్రమంగా అకామడేట్ చేసి దర్శనం కల్పించడం వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తలేదని పేర్కొన్నారు. ప్రాచీనమైన శ్రీశైల క్షేత్రం మహిమకు భంగం కలగకుండా, ఆలయం ఆధ్యాత్మిక వాతావరణం నిలుపుకునేలా తక్కువ మోతాదులో పుష్పాలతో అలంకరణ చేసినట్లు తెలిపారు. అప్పటి కాలంలో శ్రీశైలం క్షేత్రం ఉన్న రూపాన్ని ప్రతిబింబించేలా, అవసరమైన ప్రదేశాల్లో మాత్రమే కార్పెట్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ పుష్పాలంకరణ కోసం బెంగళూరు నుండి పూలను తెప్పించే ముందు అక్కడే నాణ్యత తనిఖీ చేయించి, పుణ్యక్షేత్రం శోభను మరింత పెంచేలా సుందరంగా అలంకరించామని వివరించారు. ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటనకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను డాక్యుమెంటేషన్ రూపంలో సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని కలెక్టర్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మాట్లాడుతూ, ద్వితీయ జ్యోతిర్లింగం మరియు శక్తిపీఠం అయిన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక ఉల్లాసంతో నిండిపోయారని పేర్కొన్నారు. శ్రీశైల క్షేత్రంలోని ఆధ్యాత్మిక శక్తిని ప్రధానమంత్రి స్వయంగా అనుభవించారని ముఖ్యమంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి నాయకత్వంలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. భద్రత, ప్రజా నిర్వహణ, వసతి, ట్రాఫిక్, కమ్యూనికేషన్, మీడియా సమన్వయం వంటి అన్ని విభాగాల్లో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ఆయన ప్రశంసించారు.

## ప్రధాని, ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రి తో కేశవ రెడ్డి విద్యా సంస్థ ల అధినేత యన్.కేశవ రెడ్డి .



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** గురువారం రోజు భారత ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు జిల్లాలో పర్యటించిన విషయం పాఠకులకు విదితమే. ఈ సందర్భంగా కర్నూలు విమానాశ్రయంలో కేశవ రెడ్డి విద్యా సంస్థ ల అధినేత యన్. కేశవ రెడ్డి ప్రధానిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ప్రధాని తో పాటుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను కేశవ రెడ్డి కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశాన్ని ప్రపంచంలో అగ్ర స్థానంలో నిలబెట్టగల సత్తా ఉన్న నాయకుడు మోదీ అని, ఆయన సారథ్యంలో దేశం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతున్నదని, అలాంటి మహా నాయకుడిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.



# సేవకు మారుపేరు ఆర్యవైశ్యులు..





## మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్ కల్లూరులో టి.జీ లక్ష్మీవెంకటేష్ వాసవీ భవన్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ఆర్యవైశ్యులంటే సేవకు మారుపేరని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. కర్నూలు నగరంలోని కల్లూరులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ఆవరణలో కల్లూరు వాసవి సేవా ట్రస్ట్, శ్రీ కల్లూరు వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ వెంకటేష్ వాసవి భవన్ ను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ దంపతులు ప్రారంభించారు. ఈ భవనానికి సంబంధించిన శిలాఫలకాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ఆవిష్కరించారు. అనంతరం మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ శ్రీ టీజీ లక్ష్మీ వెంకటేష్ వాసవి భవన్ ను నిరీ?త సమయంలో పూర్తి చేయడం అభినందనీయమన్నారు. ఎక్కడ ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సేవ చేసేందుకు ముందుగా గుర్తుకు వచ్చేది ఆర్యవైశ్యులు మాత్రమే అని చెప్పారు. ఆర్యవైశ్యులు సమయం ఉన్నప్పుడు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అందరి సహకారంతోనే గత ఎన్నికల్లో అధిక మెజార్టీతో విజయం సాధించి మంత్రి అయ్యానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కర్నూల్ రూపురేఖలు మారిపోతాయని, ప్రధాని పర్యటన ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కర్నూలు గురించి తెలిసిందని వెల్లడించారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు. రానున్న కార్తీకమాసంలో ఆర్యవైశ్యుల కార్తీక వనభోజన కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహిస్తామని ,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులందరూ పాల్గొనాలని మంత్రి టీజీ భరత్ కోరారు. అనంతరం మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కల్లూరులోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ఆవరణలో టీజీ లక్ష్మీ వెంకటేష్ వాసవి భవన్ ను నిర్మించడం అభినందనీయమని చెప్పారు. ఇలాంటి మంచి కార్యక్రమాల కోసం దాతలు ముందుకు రావాలంటే వాటిని నిర్మించే వారిపై నమ్మకం ఉండాలని, ఆ నమ్మకం ఉండబట్టే ఇంత మంచి ప్రాజెక్టు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. ఆర్య వైశ్య సామాజిక వర్గం వారు వైశ్యులకే సేవలు చేస్తారని కొందరు భావిస్తారని, కానీ అన్ని వర్గాల ప్రజలకు సేవలు అందిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగపరంగా ఆర్యవైశ్యులకు ఎలాంటి హక్కులు, ప్రభుత్వ పథకాలు అందడం లేదని, ఈ కారణంగానే ఆర్యవైశ్యులకు కొంత ఎక్కువ సేవ చేస్తున్నామని చెప్పారు. ఆర్యవైశ్యులకు రాజ్యాంగపరంగా ఎలాంటి హక్కులు లేకపోయినప్పటికీ తాము సంపాదించిన సంపదనను మాత్రం అందరికీ పంచుతామని వివరించారు. మహాత్మా గాంధీ, అమరజీవి పొట్టి శ్రీరాములు కేవలం ఆర్యవైశ్యులకు మాత్రమే సేవలు అందించలేదని వారు దేశానికి అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సేవలు అందించారని చెప్పారు. కానీ వారి జయంతి, వర్ధంతి సందర్భంగా మాత్రం పూలమాలలను వేసేది ఆర్యవైశ్యులు మాత్రమేనని, కానీ వారిని అందరూ గౌరవించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అలాగే దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య కూడా దేశానికి, ఆర్యవైశ్యులకు సేవ చేశారని వివరించారు. తాము కూడా కర్నూలు నగరంలో అన్ని సామాజిక వర్గాలతో పాటు ఆర్యవైశ్యులకు సేవలు అందిస్తున్నామని వివరించారు. వ్యక్తిగతంగా సేవ చేసేందుకు కొంత మాత్రమే అవకాశం ఉంటుందని, కానీ రాజ్యాధికార పదవుల్లో ఉంటే ప్రభుత్వ ధనాన్ని సక్రమంగా అధిక మొత్తంలో ఖర్చు చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా కోట్లాది రూపాయలను ప్రభుత్వం నుండి ఖర్చుపెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. తన కుమారుడు టీజీ భరత్ కూడా రాష్ట్ర మంత్రిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో పారిశ్రామిక విప్లవాన్ని తీసుకువస్తున్నారని చెప్పారు. కర్నూలు పరిసర ప్రాంతాల్లో వేల కోట్ల రూపాయలతో పరిశ్రమలు వస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఆర్యవైశ్య సంస్థలకు తమ వంతు సహకారం నిరంతరం అందిస్తూనే ఉంటామని వెల్లడించారు. అనంతరం కల్లూరు వాసవి సేవా ట్రస్ట్ చైర్మన్ చిలమకూరు రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అందిస్తున్న సహకారం మరువలేనిదని చెప్పారు. వారు అందించిన సహకారంతోనే శ్రీ టీజీ లక్ష్మీ వెంకటేష్ వాసవి భవన్ తో పాటు శ్రీ లక్ష్మీ వెంకటేష్ వాసవి మహిళా శిక్షణ కేంద్రం నిర్మించగలిగామని వెల్లడించారు. వారి సహకారం భవిష్యత్తులో ఇలాగే ఉండాలని కోరారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ లను కల్లూరు వాసవి సేవా ట్రస్ట్ తరపున ఘనంగా సన్మానించారు. అలాగే భవన నిర్మాణానికి సహకరించిన దాతలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ చేతుల మీదుగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు మంత్రి టీజీ భరత్ దంపతులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త టీజీ శివరాజ్ , ఇల్లూరు లక్ష్మయ్య, కల్లూరు వాసవి సేవా ట్రస్ట్ చైర్మన్ చిలమకూరు రాజశేఖర్, వైస్ చైర్మన్ రామలింగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బద్వేల్ సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి బద్వేల్ సిఐ లింగప్ప




**బద్వేల్ అక్టోబర్ 17 (పల్లె వెలుగు )** బద్వేల్ పట్టణంలో ని మైదుకూరు రోడ్డు నందు శ్రీ చైతన్య జూనియర్ %డ% డిగ్రీ కళాశాల నందు కరస్పాండెంట్ శ్రీమన్యం గౌతమరెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై గొప్ప అవగాహనా సదస్సును గురువారం రోజు నిర్వహించ డం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పట్టణ సి. ఐ శ్రీ లింగప్ప గారు విద్యార్థినీ విద్యారుల నుద్దేశించి ప్రసంగిస్తూ లు నేరగాళ్ళు తెలియని కాల్స్, సందేశాలద్వారా వ్యక్తులను బెదిరించడం, సోషియల్ మీడియాలో నకిత్ వెబ్ సైట్లను ఉపయోగించి అను సరించడం, బెదిరించడం, నకిలి ఉద్యోగ అవకాశాలు కల్పించి జ నాలను దోచుకోవడం, వ్యక్తి గత డేటాను సేకరించుకోని ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేయడం వంటి పలురకాలైన సైబర్ నేరాలకు పాల్పడు తుంటారని తెలుపుతూ ప్రతిఒక్కరు 1930 అనే ఆన్లైన్ సహాయ నంబరును ప్రయోగించుకొని ఇలాంటి నేరాలనుంది బయట పడవచ్చున్నారు. కార్యక్రమంతో విద్యార్థినీ విద్యార్థులతోపాటు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి. ఈశ్వరయ్య, యన్. యస్. యస్ అధికారి యం. నరసింహులు, మహిళ పోలీస్ కళ్యాణి గారు మరియు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజవర్ధన్ రెడ్డి 47వ జయంతి వేడుక



**సి బెళగల్ పల్లెవెలుగు అక్టోబర్ 17** శుక్రవారం సి బెళగల్ మండల కేంద్రం స్థానిక పార్కు నందు ప్రియతమ నేత కర్నూల్ ఎక్స్ ఎంపీపీ సేవా.గుణ. ప్రేమ.అభిమానాలతో. జనం హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న డి రాజవర్ధన్ రెడ్డి 47వ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కటింగ్ చేసి అనంతరం ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మంచికి మానవత్వానికి మారుపేరుగా నిలిచి ప్రేమ ఆప్యాయతకు అనురాగానికి మంచి స్నేహశీలిగా పేరు పొందిన యువనాయకుడు ప్రజల మెప్పు పొందిన నాయకుడిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ డాక్టర్ చిన్న తిమ్మప్ప పోలకల్ అమర్ భీమన్న ధనుంజయ్ మండలం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నాగలాపురంలో రాజ వర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 17** మంచికి మానవత్వానికి మారుపేరుగా నిలిచిన ప్రేమ ఆప్యాయతకు అనురాగానికి మంచి స్నేహశీలిగా కృషివళుడు అభివృద్ధికి నిరంతరము కృషిచేసి తనదైన ముద్రవేసిన.డి రాజ వర్ధన్ రెడ్డి 47వ జయంతి సందర్భంగా గూడూరు మండలం కె. నాగలాపురం గ్రామంలో నీటి సంఘం అధ్యక్షుడు ఏ ధర్మారెడ్డి, డీలర్ గిరి ఏర్పాటుచేసిన రాజవర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అలాగే పెంచికలపాడు దగ్గర ఉన్న విశ్వభారతి హాస్పిటల్ నందు రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది . అదేవిధంగా నాగలాపురం గ్రామంలోని యువకులు విశ్వభారతి హాస్పిటల్ నందు రాజ వర్ధన్ రెడ్డి 47 వ జయంతి సందర్భంగా రక్తదానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జె. సురేష్, ఎ. గోపాల్ రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు ధర్మారెడ్డి, డీలర్ గిరి, నాగ సుంకన్న,ఎంపీటీసీ మద్దిలేటి, గిడ్డయ్య, బ్రహ్మయ్య,యుగంధర్, సొసైటీ డైరెక్టర్ అలిపిర, సుంకన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేయడం జరిగింది.



## ఘనంగా రాజవర్ధన్ రెడ్డి జయంతి వేడుకలు

**గూడూరు పల్లెవెలుగు అక్టోబర్ 17** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,కర్నూలు జిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ డి.విషు?వర్ధన్ రెడ్డి కుమారుడు,మాజీ ఎంపీపీ రాజవర్ధన్ రెడ్డి 47వ జయంతి సందర్భంగా శుక్రవారం కోడుమూరు నియోజకవర్గం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంగణంలో రాజవర్ధన్ రెడ్డి47వ జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ గూడూరు మున్సిపల్ కౌన్సిలర్ రేమాట సురేష్.తెలుగు శ్రీనివాసులు బోజుగు పౌలు. మన్సూర్ భాష పుట్టపాశం పరశురాముడు ఆధ్వర్యం ఘనంగా నిర్వహించారు ముందుగా భారీ బాణాసంచా కాల్చి అనంతరం కేక్ కట్ చేసి,రాజవర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చికెన్ వహీద్.బోజుగు ఆదాము.చెంచుల విజయ్, కురుకుంద విజయ్,అక్కల దేవి గిడ్డయ్య. నాగేశ్వర్ రెడ్డి.చంటి.ఇమ్మానియేల్.కే రంగయ్య.మనిరాజు.అబ్రహం,రత్నం. జి.శివ.ఖానాపురం మన్యంకొండ. మునగాల రామచంద్రుడు.మరియు టీడీపీ పార్టీ నాయకులు విషు? సేన అభిమానులు పాల్గొన్నారు.



## మహానందీశ్వరునికి పల్లకి ఉత్సవం



**మహానంది, పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో మహానందీశ్వర స్వామి దంపతులకు పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువు తీర్చి ఆలయ వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో మేళతాళాలతో పల్లకి సేవ నిర్వహించారు.ఈ పల్లకి ఉత్సవ కార్యక్రమంలో భక్తులు పాల్గొని, స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

## విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సబ్ స్టేషన్లో 6 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. శనివారం విద్యుత్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు 33 కేవీ లైన్స్ విద్యుత్ పనుల మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. అదేవిధంగా రైతులకు రాత్రి నుంచి ఉదయం 9 గంటల వరకు త్రీఫేస్ లైన్ విద్యుత్ ఉంటుందన్నారు.రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పంచాయతీ కార్యదర్శి నుండి ఉపాధ్యాయురాలైన లక్ష్మీప్రసన్నకు సన్మానం..



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయురాలుగా లక్ష్మీ ప్రసన్న ఉద్యోగం సాధించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి పదవి నుంచి తొలిగి ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఆమెను మరకత లింగేశ్వరస్వామి ఆలయం వద్ద కూటమి నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నల్లబోతుల మల్లికార్జున, కాంత్ కుమార్ యాదవ్, పాశం శ్రీనివాసులు, ఆలయ వ్యవస్థాపకులు మస్తాన్‌రావ్, చిన్న రంగస్వామి, బోయ వీరేష్, బోనాసి ప్రసాద్, చిన్న కులాయి పాల్గొన్నారు.

# రిసెప్షన్ కు హాజరైన ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 17** ఎమ్మిగనూరు పట్టణంలోని బాబు ఫంక్షన్ హాల్ నందు నందవరం మండల అధ్యక్షుడు ఖాశీం వలి అన్న కుమారుడు సద్దాం హుస్సేన్ రిసెప్షన్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ "బీవీ జయనాగేశ్వర్ రెడ్డి" , ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన నిందితుడికి కఠినంగా శిక్షించాలి ,,,,

## ముక్తకంఠంతో గర్జించిన ఎమ్మిగనూరు ఎమ్మార్పీఎస్ నాయకులు,,,



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 17** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందా క ృష? మాదిగ ఆదేశాలు మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడికి నిరసన ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం సి గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న మరియు ఎమ్మార్పీఎస్ పెద్దయ్య ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ.. మొదటగా రాజ్యాంగ నిర్మాత అయినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ కి జస్టిస్ గవాయ్ పై జరిగినటువంటి దాడికి నిరసనగా భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి బాబాసాహెబ్ అంబేద్కర్ కి దళితులకు నీవే న్యాయం చేయాలి అంబేద్కర్ అంటూ అంబేద్కర్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. తదనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులు అంబేద్కర్ సర్కిల్ నుండి సోమప్ప సర్కిల్ వయా ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు ఎం సి గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న మరియు సింగం నేటి నరసన్న అమ్రేష్ శాంతిరాజు చార్లెస్ మరియు దిలీప్ వీరందరూ మాట్లాడుతూ.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో చదివే ఆయుధంగా మలుచుకొని ఉన్నత చదువులు చదువుతూ న్యాయవాదిగా పేద ప్రజలకు సేవ చేస్తూ నిరంతరం శ్రమించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ గవాయ్ గారు ఆ పదవి కి అలంకరించడం జరిగింది అలా న్యాయమూర్తిగా అనేక కేసులకు నిష్పక్షపాతంగా రాజ్యాంగ బద్ధంగా న్యాయదేవత సాక్షిగా అనేక తీర్పులను నిష్పక్షపాతంగా బాధితులకు న్యాయం తీర్పును వెలువడించడం జరిగింది. ఒక కేసు విషయంలో లాయర్ రాకేష్ కిషోర్ అనుకూలంగా తీర్పు చెప్పలేదని మరియు సనాతన ధర్మానికి ఎదురు చెబుతావు అంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై రాకేష్ కిషోర్ వ్యక్తి బూట్లు విసిరి దాడి చేయడం జరిగింది. దళిత బహుజనులు ఉన్నత స్థానంలో ఉన్నారంటే అగ్రవర? కులస్తులలో కులవిక్షత కలిగినటువంటి కిషోర్ అనేటువంటి వ్యక్తులు కాబట్టి ఇలాంటి వ్యక్తులకు సుప్రీంకోర్ట్ అన్న గౌరవం లేదు .భారత రాజ్యాంగం అన్న గౌరవం లేదు. కాబట్టి ఇలాంటి వ్యక్తిని లాయర్ పదవి నుండి తొలగించి అతడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.. జస్టిస్ గవాయ్ కి రాకేష్ కిషోర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని . ఎమ్మార్పీఎస్ శ్రేణులు అందరూ కూడా బహిరంగంగా స్థానిక ఎమ్మిగనూరు పట్టణం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తదనంతరం ఎమ్మిగనూరు మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీ రాఘవేంద్ర గారికి ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం సి గిడ్డయ్య మరియు పందికోన ఈరన్న మరియు అమరేశు చార్లెస్ దిలీప్ మరియు దళిత ప్రజాసంఘాల నాయకులు మరియు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అందరూ కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గుడికల్ విజయ్, వీహెచ్పీఎస్ జిల్లా నాయకులు సోమన్న ,శీను .ఏలియా మనోహర్ యోహాను, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కార్యకర్త గుండెపోటుతో మృతి



**నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 17** నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో వైయస్సార్ కార్యకర్త సందుల రవి, ఆకస్మాత్తుగా గుండెపోటు మ ృతి చెందినాడు పూట కోసం పిల్లల చదువుల కోసం హైదరాబాదులో వలసకుపోయి అక్కడే మరణించారు రంగారెడ్డి జిల్లా హైటెక్ సిటీ సిద్దిక్ నగర్ గ్రామంలో నివాసముంటున్న గ్లాస్ వర్క్ చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు

# ఇలా ఉంటే రోగాలు రావా..?

మండలంలోని చిగిచెర్ల గ్రామంలో శుక్రవారం ఉమ్మడి జిల్లాల జడ్పీ సీఈఓ శివశంకర్ పర్యటిం చారు. రోడ్డుపై మురుగునీటి నిల్వ, చెత్త దిబ్బలు ఉండటంతో... ఇలా ఉం టే రోగాలు రావా అని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన ప్రజలతో మాట్లాడుతూ... ఇళ్ల నుంచి రోడ్డుపైకి నీరు వదలకూ డదని, ఇంటివద్దే సోపిట్ ఏర్పాటుచేసుకోవాలన్నారు. ప్రతిరోజు పంచా యతీ సిబ్బంది గ్రామంలో తిరిగి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఐవీఆర్ఎస్ కాల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో చెత్తాసేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త నుంచి సంపదే లక్ష్యంగా గ్రామంలోని చెత్తాచెదారాన్ని కేంద్రానికి తరలించాలని కార్మికులకు సూచించారు.

# ఉచిత వైద్య సేవలను రైతులు వినియోగించుకోవాలి ఎమ్మెల్యే జిఎస్ఆర్



**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** మొరంచపల్లి గ్రామం, భూపాలపల్లి మండలం జిల్లాలో పశువుల గాలికుంటు వ్యాధి నివారణార్థం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఉచిత టీకా కార్యక్రమాన్ని మొరంచపల్లి గ్రామంలో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వారు పశువుల ఆరోగ్యం రైతు కుటుంబాల ఆర్థిక స్థిరత్వానికి ముడిపడి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఆవులు, గేదెలు, దూడలు, ఎడ్లకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేయబడతాయని, ఈ కార్యక్రమం నవంబర్ 14 వరకు కొనసాగుతుందని తెలిపారు.జిల్లాలోని పాడి రైతులు, రైతు సోదరులు తమ పశువులకు తప్పక టీకాలు వేయించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వెటర్నరీ,అనిమల్ హస్బండ్రీ ఆఫీసర్ కుమారస్వామి అసోడా,అసిస్టెంట్ డైరెక్టర్లు టీ గోపాల క ృష? మూర్తి, జి. వెంకన్న,పశు వైద్యులు డా. జె.తిరుపతి, డా. ఎస్. బాలకిషన్, డా. బి.రాజబాబు, డా.కే.ప్రశాంత్, గోపాలమిత్ర సూపెర్వైసర్ ప్రకాశ్ రెడ్డి గోపాల మిత్రులు,పశువైద్య సిబ్బంది, అలాగే మార్కెట్ చైర్మన్ పరకాల మాజీ శ్రీ చాడ రఘునాథరెడ్డి, ఎక్స్-ఎంపీటీసీ ఎన్. నర్సింహారెడ్డి, ఎక్స్-సర్పంచ్ ఎల్. వెంకన్న మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిన్న కాలేశ్వర ప్రాజెక్టు కు భూ సేకరణ వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ, మ్యుటేషన్, పరిహార చెల్లింపులు, ప్రాజెక్టు పనుల పురోగతిపై శాఖల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, న్యాయంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు.సమావేశంలో ప్రాజెక్టు సంబంధిత ఫీల్డ్ స్థాయి సమస్యలను అధికారుల ద్వారా సమీక్షించి, తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి, ఇరిగేషన్, కాటారం, మహాదేవ పూర్ తహసీల్దార్లు నాగరాజు, రామారావు, కాటారం డిటి రామ్మోహన్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామరక్ష

## పోషణ మాస ముగింపు ఉత్సవాలలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్





**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** తల్లి ఆరోగ్యమే బిడ్డకు శ్రీరామ రక్ష అని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, పోషణ మాసంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు 4వ స్థానం లభించడం పట్ల మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని అభినందించారు.చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్‌వాడి సిబ్బందిపై ఉందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు.తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్త ృత ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా క ృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, వసతి గ ృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు నెల రోజుల పాటు నిర్వహించిన పోషణ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారు.పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర? ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అంగన్ వాడి సిబ్బంది ప్రత్యేక ద ృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా క ృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ క్రమంలో చిన్నారులకు బాలామ ృతం, న్యూట్రిషన్ సప్లిమెంట్లు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు పిల్లల అభివ ృద్ధి కేంద్రాలుగా, ప్లే స్కూల్‌ల తరహాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్ వాడి సిబ్బందిని అభినందించారు. అంగన్ వాడి సేవల్లో భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పోరాడుతే పోయేదేమిలేదు బానిస సంకెళ్లు తప్ప

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్



**భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర బి సి కుల సంఘాలు పార్టీల కఠినతంగా బీసీ రిజర్వేషన్ ఎజెండా గా నేడు తలపెడుతున్న బంధును విజయవంతం చేయవలసినదిగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ కోరడమైనది.. బి సి రిజర్వేషన్ మనకెంతో అవసరం జనాభా ప్రతిపదికన 42% రిజర్వేషన్ అవసరం ఈ బంధుతో మన బలం మన ఐక్యత మన వాదం ప్రభుత్వాలకు వెన్నులో వణుకు పుట్టేలా ఉండాలి ప్రతి బి సి బిడ్డ స్వఛరేదగా పాల్గొని శాంతి యూతంగా ఈ మహా యజ్ఞన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన సభ్యులు ఎన్నిక .





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షులు ఎన్ బాల నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల నూతన సంఘం అధ్యక్షులుగా యు సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి జి రామలింగారెడ్డి, కోశాధికారి జిపి వీరప్ప ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన సంఘం సభ్యులుగా పీ ఎం డి ఉస్మాన్ భాష, బి లక్ష్మీనారాయణ, వై తిరుపతయ్య, హెచ్ సత్యనారాయణ, కే వెంకటేశ్వర్ రెడ్డి, రామక ృషా?రెడ్డి లను సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు.



# ప్రధాని పర్యటన ద్వారా ప్రపంచ వ్యాప్తంగా కర్నూలుకు గుర్తింపు.. రాష్ట్ర మంత్రి టీజీ భరత్

## మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి టీజీ భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన ద్వారా కర్నూలుకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర నాయకులతో కలిసి మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి కర్నూలు జిల్లా పర్యటన విజయవంతంగా ముగిసిందన్నారు. ఈ సభ విజయవంతానికి కారకులైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా ఈ బహిరంగ సభకు హాజరైన అశేష ప్రజానీకానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనంతపూర్, కర్నూలును ఇండస్ట్రియల్ కారిడార్ చేసేందుకు క ృషి చేస్తున్నారన్నారు. ప్రధాని పర్యటన తర్వాత ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కుకు మరిన్ని పెట్టుబడులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక సామాజిక మాధ్యమాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు.. ప్రధానమంత్రికి వినతి పత్రాలు ఇచ్చారని, వారి వినతిపత్రాలకు ప్రధానమంత్రి స్పందించారని జరుగుతున్న ప్రచారాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి ఇలాంటి అవాస్తవాలు ప్రచారం చేసుకోవడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో ఆ పార్టీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఇంకా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదని, వారు ఇలాంటి వైఖరి మానుకోకపోతే రానున్న ఎన్నికల్లో అవి కూడా మిగిలే పరిస్థితి ఉండదని చెప్పారు.

# అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వఉంచినా విక్రయించినా చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

**పల్లె వెలుగు కర్నూలు క్రైమ్** కర్నూలు జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా విక్రయించినా అటువంటి వారి పై ప్రేలుడు పదార్థాల చట్టం ఐపిసి సెక్షన్స్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ శుక్రవారం తెలిపారు. కర్నూలు ఆదోని ఎమ్మిగనూరు పత్తికొండ సబ్ డివిజన్ లలో టపాసుల విక్రయాలు జరిగే ప్రాంతాలలో పలు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు.

**ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ**ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు.నీరు ఇసుక తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చిన్న పిల్లలను విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా దీపావళి మందు గుండు సామాగ్రి కలిగి ఉన్నా తయారుచేసినా లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా విక్రయాలు జరిపినా అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టపాసుల దుకాణాల వద్ద అగ్నిమాపక వాహనాన్ని అంబులెన్స్ వాహనాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించే విధంగా చూసుకోవాలన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ – 112 లేదా డయల్ 100 కి గాని లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు గాని సమాచారం అందించాలని సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



# అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం

**మరణించిన జాతీయ పక్షి**
**పశువైద్యశాలలో పోస్టుమార్టం పూర్తి**
**అంతరించిపోతున్న అడవులు**
**బాహ్యప్రదేశంలో సంచరిస్తున్న వన్యప్రాణులు**
**అడవి జంతువులను కాపాడుతున్న పోలీసులు**
**నిద్రమత్తులో అటవీశాఖ**



నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 17,( పల్లెవెలుగు ): అడవులను కాపాడాలి అడవులోని వన్యప్రాణులను అడవి జంతువులను కాపాడే బాధ్యతను విస్మరిస్తున్న అటవీశాఖ ఉద్యోగుల వల్ల అడవులలో జీవించవలసిన వన్యప్రాణులు అడవి జంతువులు బాహ్య ప్రదేశాలలో సంచరిస్తూ గ్రామాలలో పట్టణాల్లోకి అడుగుపెడుతున్నాయి. దీనికి ప్రధాన కారణం అటవీశాఖ ఉద్యోగుల నిర్లక్ష్యమే కారణమని ప్రజలంటున్నారు. అడవులను కాపాడాల్సిన ఫారెస్ట్ అధికారులు మొక్కుబడిగా డ్యూటీలు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. వనపర్తి జిల్లాతో పాటు ముఖ్యంగా నాగర్కర్నూల్ నల్లమల్ల అటవీ ప్రాంతంలోని అచ్చంపేట, కొల్లాపూర్, ప్రాంతాలలో విస్తారంగా నల్లమల అడవి విస్తరించింది. వనపర్తి జిల్లా సమీపంలో ఈ మధ్యకాలంలో అడవులలో ప్రశాంతంగా జీవించవలసిన వన్యప్రాణులు. మోసల్లు, జాతీయ పక్షులు నెమల్లు, జింకలు, దుప్పిలు, గ్రామాలలోకి ప్రవేశిస్తున్నాయి. అడవి సంపదను రక్షించవలసిన అటవీశాఖ ఉద్యోగులు స్మగ్లర్లతో కుమ్మక్కై అడవులను నరికి వేస్తున్నారని అందువల్లనే అడవులు రోజురోజుకు అంతరించి పోతున్నాయని విమర్శలు వస్తున్నాయి. అడవులలో స్మగ్లర్లు వేటగాలుగా మారుతూ అడవి జంతువులను చంపుతున్న సందరాేలు కూడా మనం చూస్తున్నాం. అటవీ శాఖలో కిందిస్థాయి వాచర్, బీట్ ఆఫీసర్ నుంచి మొదలుకుంటే సెక్షన్ ఆఫీసర్ ఆ తర్వాత జిల్లా ఫారెస్ట్ అధికారి, ఫారెస్ట్ రేంజర్, ఇంతమంది పనిచేసిన ప్రయోజనం శూన్యం. మరొక పక్క వాతావరణం లో పర్యావరణ కాలుష్యం మార్పులు అడవి జంతువులకు శాపంగా మారుతున్నాయి.

అడవులలో అరుదైన జంతువులు జీవజాతులు కనుమరుగైపోతున్నాయి. అడవి సంరక్షణ రోజురోజుకు కనుమరుగై పోతుందని విమర్శలు వస్తున్నాయి. బాధ్యతలను విస్మరించి అటవీశాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వల్లనే అడవి అంతరించిపోవడం అడవి జంతువులు గ్రామాల బాట పడుతున్నాయి. అడవులలో వన్యప్రాణుల కోసం ప్రతి ఐదు కిలోమీటర్ల ఒకచోట త్రాగునీటి కోసం తొట్లను ఏర్పాటు చేయవలసినప్పటికీ సంబంధిత అటవీశాఖ అడవులలో జంతువులకు తాగడానికి ఎక్కడ కూడా ఏర్పాట్లు చేయలేదని ప్రజలు అంటున్నారు.

**వనపర్తి లో చనిపోయిన జాతీయ పక్షికి పోస్టుమార్టం**
**అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యమే జాతీయ పక్షి మరణం ?**

వనపర్తి జిల్లా పరిధిలోని గోపాల్ పేట మండలం రేమద్దుల, ఏదుట్ల గ్రామాల మధ్యన కురుమయ్య అనే రైతు వ్యవసాయ పొలంలో పంట పొలానికి పిచికారి చేసిన క్రిమిసంహారకమందు తిని మూడు జాతీయ పక్షులు నెమళ్లు అస్వసతకు గురైన విషయంపై సమాచారం తెలుసుకున్న వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సంబంధిత గోపాల్పేట ఎస్సై నరేష్ కు ఆదేశాలు జారీ చేసి వెంటనే అస్వసతకు గురైన మూడు నెమ్మలకు వనపర్తి ప్రభుత్వ పశు వైద్యశాలలో మెరుగైన వైద్య సేవలు అందించారు. ఆ తర్వాత వనపర్తి జిల్లా కేంద్రంలోని ఏకో పార్కులో జాతీయ పక్షులకు ప్రతినిత్యం ఎస్పీ పర్యవేక్షణలో వైద్య సేవలు అందించారు. అయినప్పటికీ సంబంధిత అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ తీవ్రంగా అస్వస్థకు గురైన నెమళ్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవడం వల్ల చివరకు ఒక పొడవు లాంటి జాతీయ పక్షి నెమలి ప్రాణాలను జాతికి అంకితం చేసింది. మిగిలిన రెండు నెమ్మలను సంబంధిత అటవీశాఖ సెక్షన్ అధికారి అడవుల్లోకి వదిలిపెట్టారు. జాతీయ పక్షిగా పేరు పొందిన నెమళ్లకు జిల్లా ఎస్పీ జీవం పోసి ప్రాణాలు కాపాడినప్పటికీ చివరకు ఒక నెమలి మ ృత్యువాత పడ్డ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. చనిపోయిన జాతీయ పక్షికి వనపర్తి ప్రభుత్వ పశు వైద్యశాలలో సంబంధిత అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ సమక్షంలో పశు వైద్యశాల వైద్యులు మీరాజ్ అహ్మద్, సమక్షంలో శివ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం చేశారు. ఒకపక్క శాంతిభద్రతలు మరోపక్క ప్రజా సమస్యలు రాజకీయ నాయకుల సమస్యలతో పాటు అడవి జంతువులను చివరకు పోలీసులు కాపాడవలసిన దుస్థితి నెలకొన్నది. పోలీస్ శాఖలో హెూంగార్డ్ స్థాయిలో పనిచేస్తున్న వనపర్తి జిల్లా స్నేక్ సొసైటీ అధ్యక్షులు చీర్ల విష?సాగర్ చేస్తున్న క ృషి అడవి జంతువులను కాపాడడంలో ఆయన తమ వ ృత్తి ధర్మాన్ని కాపాడుకుంటూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలోని అనేక అడవి జంతువులను ప్రాణాలను కాపాడి అడవులలో వదిలిపెడుతున్నారు. బాధ్యత ఒకరిది అయితే పోలీసులకు కష్టాలు తప్పడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అటవీశాఖ ఉద్యోగులు తమ విధులకు బాధ్యతగా న్యాయం చేసి అభము శుభము తెలియని వన్నె ప్రాణులను మూగ జీవాలను విష సర్పాలను కాపాడవలసిన బాధ్యత ఎంతైనా ఉందని జిల్లా ప్రజలు అంటున్నారు. తీవ్రంగా అస్వస్థతకు గురైన జాతీయ పక్షులు మూడు నెమళ్లకు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ స్వయంగా చికిత్స చేయిస్తూ వాటి సంరక్షణ కోసం ప్రతినిత్యం ఎంతో క ృషి చేసినప్పటికీ చివరకు అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక జాతీయ నెమ్మది ప్రాణాలను పోగొట్టుకొని జాతికి అంకితం చేయాలని ఒక కూత తో విజ్ఞప్తి చేస్తూ ప్రాణాలు వదిలిపెట్టిన ఘటన జిల్లాలో సంచలం లేపినప్పటికీ అందరి లోపల బాధను విచారని మిగిల్చి పోయింది.

## బంద్ ఫర్ జస్టిస్ రాష్ట బంద్ కు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు...

### బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని గద్దె దింపాలి...

**భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్..**



భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి: బిసి రిజర్వేషన్ల సాధనకు వివిధ బిసి సంఘాలతో ఏర్పడిన 'బిసి ఐక్య కార్యాచరణ కమిటీ'-(బిసి జెఏసి) 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర? మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు.ఈ సందరరేగా భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసఫ్ మట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమేనని. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి, వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించినా స్పందించలేదన్నారు. శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్కు పంపించినా ఆమోదించకపోవడం వల్లే రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు. బీజేపీ కులతత్వ, మనువాద పార్టీ అయినందున, కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని, మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రావాల్సిన హక్కులన్నింటినీ కాలరాస్తున్నదని ధ్వజమెత్తారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిరీ?త కాలపరిమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు.

## పత్రిక స్వేచ్చను హరించడం సరికాదు

**అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలి**



భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ టిడిపి ప్రభుత్వం పత్రికా కార్యాలయాలపై దాడులు చేస్తూ పత్రిక స్వేఛను హరింప చేయడం సరికాదని, అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ జర్నలిస్టు సభ్యులు డిమాండ్ చేశారు. సాక్షి ధనుంజయ రెడ్డి పై పెడుతున్న అక్రమ కేసులను నిరసిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా సమస్యలను ఎత్తిచూపుతున్న సాక్షి దినపత్రికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కుట్రలు చేస్తుందన్నారు. ఈ అన్యాయాలు, కుట్రలను అన్ని వర్గాలు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. పత్రికా ఎడిటర్ ధనంజయ రెడ్డి మీద వరుసగా కేసులు పెడుతూ ఉండడంతో పాటు విచారణల పేరిట వేధింపులకు గురి చేయడం మానుకోవాలన్నారు. ఈ విధంగా పోలీసులు పత్రికల విలేకరులపై అక్రమ కేసులు బనాయించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అవుతుందన్నారు.ప్రజాస్వామ్యంలో దాడులు, భయభ్రాంతులకు గురి చేయడం హేమమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పోతరాజు రవి భాస్కర్, సామంతుల శ్యామ్, సామల శ్రీనివాస్, క్యాతం సతీష్, జల్ది రమేష్, ఎర్రం సతీష్,కుమార్, మంతెన సమ్మయ్య, నరసయ్య, సారేశ్వర్ రావు,ఎడ్ల సంతోష్, సుధాకర్, లక్ష్మారెడ్డి,రాజు, ప్రవీణ్ కుమార్,మండల రాంబాబు, సత్యనారాయణ, జోడు ప్రదీప్,శ్రీనివాస్,మోహన్, మధు, శేఖర్, రవి, మహేందర్, జగన్, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ లు బాధితులకు అందజేత - ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ



నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 17,( పల్లెవెలుగు ) : ఉరుకొండ మండలంలో పోగొట్టుకున్న మూడు సెలోఫ్లేను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు ఎస్సై క ృష?దేవ తెలియజేశారు. మాదారం గ్రామానికి చెందిన నేరేడు చెన్నయ్య, ఉరుకొండ మండల కేంద్రానికి చెందిన సందీప్ కుమార్, అన్వర్ పాషలకు సెల్ ఫోన్ లను అందజేశారు. పోగొట్టుకున్న పోగొట్టుకున్న తమ సెల్ ఫోన్ లను అప్పగించడంతో బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## బీసీ జేఏసీ బంద్ ను విజయవంతం చేయాలి

**బీజేపీ యువ నాయకులు బోల్గం దివాకర్ గౌడ్**



నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 17,( పల్లెవెలుగు ) : నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే తెలంగాణ బంద్ లో పల్లె నుంచి పట్నం వరకు అన్ని వర్గాల బీసీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని బందులో బొల్గం దివాకర్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలు ,వ్యాపార సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా థియేటర్లు పూర్తిగా బందు చేసి సహకరించాలని, హాస్పిటల్స్ అంబులెన్సు తప్ప మిగతా అన్నిటిని మూసివేసి బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి సహకరించాలని వారు కోరారు . బీసీ రిజర్వేషన్లు 42% సాధించడం ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు కాదని తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమాన్ని గ్రామస్థాయి వరకు తీసుకెళ్లి బీసీల భవిష్యత్తుకు బాటలు వేసుకునేలా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు.

## తెలకపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ ప్రతినిధి అక్టోబర్ 17,( పల్లెవెలుగు ) :విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, బోధనా ప్రమాణాలను పరిశీలించిన కలెక్టర్ పాఠశాలలో మొత్తం 126 మంది విద్యార్థుల్లో 91 మంది మాత్రమే హాజరని గుర్తించి అసంత ృప్తి వ్యక్తంవిద్యార్థుల హాజరు శాతం పెంచే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని కలెక్టర్ స్పష్టంతల్లిదండ్రులతో సమన్వయం చేసుకొని 100% హాజరు సాధించాలంటూ ఉపాధ్యాయులకు ఆదేశాలుఫేషియల్ అటెండెన్స్ విధానం సక్రమంగా అమలు అవుతుందో లేదో వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్విద్యార్థుల కోసం మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలంటూ వంట ఏజెన్సీ నిర్వాహకులకు సూచనలుపదో తరగతిలో 100% ఉత్తీర?త సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచనప్రతి విద్యార్థి లక్ష్యం పెట్టుకుని దాని సాధనకు క ృషి చేయాలని కలెక్టర్ పిలుపుగణితంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని, ప్రతిరోజు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచనప్రతి వారం పరీక్షలు నిర్వహించి విద్యార్థుల పురోగతిని అంచనా వేయాలంటూ సూచించిన కలెక్టర్బోధనను మరింత ప్రాక్టికల్గా, ఆసక్తికరంగా మార్చాలని ఉపాధ్యాయులకు సూచనదీరకాలంగా గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి తల్లిదండ్రులతో సమీక్షలు నిర్వహించాలని ఆదేశంపాఠశాల పరిసరాలను పరిశీలించి శుభ్రత, క్రమశిక్షణ, నిర్వహణపై సూచనలు ఇచ్చిన కలెక్టర్కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ జాకిర్ ఆలీ, ప్రధానోపాధ్యాయుడు శోభన్ బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు .. పోలే రాజు



వెల్దండ ప్రతినిధి ,అక్టోబర్ 17 పల్లె వెలుగు దినపత్రిక: తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దాల పాటు కొనసాగిన స్థానిక సంస్థలలో ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం, క్యాబినెట్ మంత్రి వర్గానికి పోలే రాజు క ృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది ఎన్నికలలో పోటీ చేయాలని ఆశ ఉన్నప్పటికీ ముగ్గురు పిల్లల నిబంధన వల్ల చాలామంది రాజకీయాలకు దూరమయ్యారని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తివేయడంతో ప్రతి ఒక్కరికి పోటీ చేయడానికి అవకాశం లభించిందని , కాంగ్రెస్ పార్టీలో ఏదైనా సాధ్యమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని పోలే రాజు హర్షం వ్యక్తం చేశారు.

## ఏకగ్రీవం చేస్తే రూ. 50 లక్షలిస్తా.!

### సర్పంచ్ ఆశావాహుడి ఆఫర్

### రిజర్వేషన్లపై సందిగ్ధత ఉన్నా తగ్గేదేలే..



ఆమనగల్లు ప్రతినిధి ,అక్టోబర్ 17 ,పల్లె వెలుగు దినపత్రిక: బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ పై సంధిగ్దత కొనసాగుతున్నా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లోని చింతలపల్లి గ్రామానికి చెందిన యువకుడు తనను సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటే గ్రామ అభివ ృద్ధికి రూ. 50 లక్షలు విరాళంగా అందజేస్తానని ప్రకటించడం స్థానికంగా ఆసక్తిని రేపింది. గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా ఉన్న కొప్పు విజేందర్ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. గ్రామంలో 752 ఓటర్స్ ఉండగా ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లలో సర్పంచ్ పదవి ఎస్సీ కి కేటాయించారు. ఒకవేళ పాత రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించినా చింతలపల్లి ఎస్సీ (మహిళ)కు విజేందర్ ఈ ప్రతిపాదన ముందుకు తీసుకొచ్చినట్లు తెలుస్తుంది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ సర్పంచ్ ను పరామర్శించిన.. ఎమ్మెల్యే కసిరెడ్డి



వెల్దండ ప్రతినిధి ,అక్టోబర్ 17, పల్లె వెలుగు దినపత్రిక: మండల పరిధిలోని గానుగట్టు తండా మాజీ సర్పంచ్ పత్య నాయక్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్దండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించారు. గురువారం రాత్రి హైదరాబాద్ -శ్రీశైలం ప్రధాన రహదారి పై ద్విచక్ర వాహనంపై వస్తున్న పత్య నాయక్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి పత్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పత్యా నాయక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్, లాలు నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు గోలి శ్రీనివాసరెడ్డి పరామర్శ

**ప్రమాద కుటుంబాల ఇరువురికి చెరి రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం..!**



వెల్దండ అక్టోబర్ 17 పల్లె వెలుగు దినపత్రిక: వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తండా మాజీ సర్పంచ్ పత్యా నాయక్, చెర్కూరు గ్రామానికి చెందిన శ్రీను గురువారం రాత్రి హైదరాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి పై ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి పరామర్శించి తక్షణ సహాయంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు అందజేశారు. గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ నాయకులు నాగులు నాయక్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, నరసింహ, జంగిలి నిరంజన్, తగుళ్ళ. కొండల్ యాదవ్, గొడుగు యాదయ్య, జంగిలి ఆనంద్, బర్కం గణేష్, చర్కా కొండల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ పై దాడిని ఖండించిన.. ఎమ్మార్పీఎస్.!

వెల్దండ ప్రతినిధి, అక్టోబర్ 17, పల్లె వెలుగు దినపత్రిక: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని శుక్రవారం వెల్దండ మండల తహసిల్దార్ కార్తీక్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిటీ ఏర్పాటు చేయాలని, నిందితుడిని శిక్షించి , దళితులకు రక్షణ కల్పించే వరకు ఈ పోరాటం ఆగదని వారు హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల ఇన్చార్జ్ శేఖర్ మాదిగ, తాండ్ర శ్రీను, మంగళగిరి సత్యం, జోగు రవికుమార్, కొప్పు నవీన్, గడుసు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తాం

**అభివృద్ధి కోసంరూ 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు**
**ఆలయాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుతాం**
**జిల్లాకే తలమానికంగా కోటగుళ్ల ను నిలుపుతాం**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**రాష్ట పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి సందర్శన**





భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి: గణపురం మండలంలోని కోటగుళ్ళకు కాకతీయుల నాటి వైభవం తెస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర పురావస్తు మ్యూజియంల శాఖ డైరెక్టర్ అర్జున్ రావు లతో కలిసి కోట గుళ్లను సందర్శించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ సముదాయం పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తెచ్చి భావితరాలకు అందిస్తామని ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గుడిల అభివ ృద్ధికి 55 కోట్లతో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని, ఇంకా 25 కోట్లు అవసరం ఉన్నాయని డిపిఆర్ తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామన్నారు.నియోజకవర్గంలోని పాండవుల గుట్టలు, గొడవటంచ, బుగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రాలు, మైలారం గుట్టలకు నిధులు మంజూరు చేయించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనల మేరకు భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని దేవాలయాల అభివ ృద్ధి చేస్తామన్నారు. కోటగుళ్ల సందర్శన అనంతరం మండల కేంద్రంలో రెడ్డి గుడిని సందర్శించి ఆలయ పరిసరాలను పరిశీలించారు. త్వరితగతిన రెడ్డి గుడి సర్వే పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిడి లు ఇన్చార్జ్ నర్సింగ్ నాయక్ , నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న దీపావళి జరుపుకోవాలి

### దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయ అర్చకులు వేణుగోపాలాచార్యులు



భూపాలపల్లి అక్టోబర్ 17 పల్లె వెలుగు ప్రతినిధి: ఈనెల 21న దీపావళి పండుగ జరుపుకోవాలని గణపురం శ్రీ దక్షిణముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలచార్యులు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సౌరమాన శాస్త్ర ప్రకారం ఈనెల 20 సోమవారం నరక చతుర్దశి భోగి పండుగ, 21 మంగళవారం కేదారేశ్వర వ్రతం దీపావళి పండుగ తెల్లవారి బుధవారం 22న నోములు కేదారేశ్వర స్వామిని ఎత్తుకునే కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు.